# కర్నూలు | నంద్యాల
# వార్త
23 మే 2025 | శుక్రవారం | పేజీలు 4


## ప్రజాభిప్రాయసేకరణలోని.. లోపాలను సరిదిద్దండి

**– జిల్లా కలెక్టరు రాజకుమారి గణియా**



**నంద్యాల, మే 22, ప్రభాతవార్త ప్రతినిధి**
రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పౌరసేవలు, సంక్షేమపథకాలపై ప్రజాబి ప్రాయసేకరణలో లోపాలను సరిదిద్దాలని జిల్లా కలెక్టరు జి.రాజకుమారి మండల స్థాయి అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్‌లోని వీడియోకాన్ఫరెన్స్ హాలులో ప్రజాభిప్రాయసేకరణపై ఎంపిడిఓలు, మున్సిపల్ కమీషనర్లు, స్పెషల్ ఆఫీసర్లతో కలెక్టరు వీడియో కాన్ఫరెన్ ్స ద్వారా సమీక్షించారు. ఈ కార్యక్రమంలో జాయింటుకలెక్టరు విష్ణుచరణ్, డిఆర్‌ఓ రామునాయక్, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టరు మాట్లాడుతూ ప్రజల నుంచి వాట్సాఫ్, ఐవిఆర్ఎస్, క్యూఆర్ కోడ్ ద్వారా ప్రజాభిప్రాయాన్ని సేకరిస్తున్నారన్నారు. జిల్లాలో ఉన్న దేవాలయాల్లో ప్రజలకు కల్పిస్తున్న సదుపాయాలు, ప్రసాద నాణ్యతపై ప్రజాభిప్రాయసేకరణ సంతృప్తిగా ఉందని, కేవలం దర్శనం విషయంలో అసంతృప్తిగా ఉన్నట్లు ప్రజాభిప్రాయం వెలిబుచ్చారన్నారు. ఆర్‌టిసికి సంబంధించి జిల్లాలో ఏడు డిపోలు 13బస్టాండులు ఉండగా, సంబంధిత ఆర్‌టిసి ప్రాంగణాల్లో పరిశుభ్రత, ప్రయాణికులకు సరిపడ మరుగుదొడ్లు, బస్సులు సరైన సమయానికి బయలుదేరుతున్నాయా? గమ్యానికి సరైన సమయానికి చేరుకుంటున్నాయా అన్న విషయాలపై ప్రభుత్వం ఆరా తీస్తుందని ఈ మేరకు సంబంధిత డిపోమేనేజర్లు ఆర్‌టిసి అధికారులు ప్రత్యేక శ్రద్ద తీసుకుని ఏర్పాట్లు చేయాలన్నారు. నంద్యాల జిలా ్లనుంచి ప్రతిరోజు 19వేల మంది ప్రయాణీకులు ప్రయాణం చేస్తున్నారని, బస్టాండ్‌లో అవసరమైన మేరకు టాయిలెట్స్, తాగు నీటివసతి కల్పించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టరు ఆర్ఎంను ఆదేశించారు. ఇంటింటి చెత్తసేకరణపై ప్రత్యేక శ్రద్దతీసుకోవాలని ఎంపిడిఓలు, ఈఓఆర్‌డిలు, మున్సిపల్ కమీషనర్లు, డిపిఓలను కలెక్టరు ఆదేశించారు. దీపం పథకం క్రింద ఇంటింటికి చేరే గ్యాస్‌సిలిండర్లు ప్రభుత్వం నిర్దేశించిన ధరకే ఇస్తున్నారా, డెలివరీ బాయ్స్ అధికంగా వసూలు చేస్తున్నారా తదితర అంశాలపై పర్యవేక్షించాలని పౌరసరఫరాలశాఖ అధికారిని కలెక్టరు ఆదేశించారు.

## వెల్దుర్తిలో ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు

**– పూజా కార్యక్రమాలకు హాజరైన పత్తికొండ ఎమ్మెల్యే కెఇ శ్యాంబాబు..**



**వెల్దుర్తి,మే22,ప్రభాతవార్త :**
వెల్దుర్తి పట్టణ సమీపంలోని 44వ జాతీయరహదారి ప్రక్కన వెలసిన అభయాంజనేయస్వామి ఆలయంలో గురువారం హనుమాన్ జయంతి వేడుకలు హనుమాన్ జంక్షన్ వ్యవస్థాపకులు రామాంజనేయులు ఆధ్వర్యంలో ఆధ్యాత్మిక గురువులు,భక్తులతో కలిసి ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి పత్తికొండ నియోజకవర్గ ఎమ్మెల్యే కెఇ శ్యాంబాబు వెల్దుర్తికి చేరుకోగానే ఆలయ మర్యాదలతో ఆయనకు స్వాగతం పలికారు.ఎమ్మెల్యే కెఇ శ్యాంబాబు జిల్లా తెదేపా నాయకులు సుబ్బరాయుడు,మండల తెదేపా అధ్యక్షులు టి.ఇ.బలరాంగౌడ్, మాజీ ఎంపిపి యల్.ఇ.జ్ఞానేశ్వర్‌గౌడ్,మండల తెదేపా యువనాయకులు బొమ్మన రమాకాంత్‌రెడ్డి,మండల తెలుగు యువత అధ్యక్షులు సుధాకర్‌గౌడ్‌లతో కలిసి ఆంజనేయస్వామికి ప్రత్యేక పూజలు చేశారు.ఆలయ కమిటీ నిర్వాహకులు ఎమ్మెల్యేకు,ఆయనతో పాటు వచ్చిన తెదేపా నాయకులకు శాలువాలతో సన్మానించారు.తీర్థప్రసాదాలు అందించారు. ఆధ్యాత్మిక కార్యక్రమాలకు తన వంతు సహకారం అందిస్తామని ఎమ్మెల్యే కెఇ శ్యాంబాబు హామీ ఇచ్చారు.ఆలయంలో ఉదయం స్వామివారికి అభిషేకం చేసి హనమాన్ చాలీసా పారాయణం చేశారు.అన్నమాచార్యుల సంకీర్తనలు,కోలాటాలతో స్వామి వారికి పల్లకిసేవ చేశారు.మధ్యాహ్నం భక్తులందరికి అన్నదానం ఏర్పాటుచేశారు.ఈ కార్యక్రమంలో హనుమాన్ జంక్షన్ వ్యవస్థాపకులు రామాంజనేయులు,కర్నూలు లలితాపీఠం గురువులు,భీమలింగేశ్వరస్వామి ఆలయ ఛైర్మెన్ పి.లక్ష్మీరెడ్డి, డాక్టర్.రఘునాథరెడ్డి,భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# పుడమి పులకరించింది..పొలం పలకరించింది..!

- విత్తన భయం..పండితే అదృష్టం..
- ఆశల హరివిల్లు ఖరీఫ్..
- రైతన్న సాగుకు సన్నద్ధం..
- ముందే కరుణించిన వరుణుడు..
- అన్నదాతల ఆశలన్ని ఖరీఫ్ సాగుపైనే..
- విత్తు పనుల్లో రైతులు బిజి బిజి..



**"గత వారం రోజులుగా కురుస్తున్న వర్షాలకు పుడమి పులకరించింది..ఇక రైతు నమ్మిన పొలం పలకరించింది..దీంతో రైతన్న పెట్టున్న ఖరీఫ్ ఆశలన్నీఈ సారి గట్టెక్కేనా అంటూ హలం పట్టి పొలం దున్నడానికి సిద్ధమయ్యాడు.. వరుణ దేవుడు ఈ ఏడాది ముందుగానే కరుణించడంతో అన్నదాతలు ఆనందంతో వ్యవసాయ పనులకు శ్రీకారం చుట్టారు..చినుకు రాలింది..వ్యవసాయానికి పొలం పిలిచింది.. ఆకాశం రాల్చిన చినుకును తనలో దాచుకునిపుడమి రైతన్న కోసం ఎదురు చూస్తోంది..దీంతో అన్నదాతల్లో ఆశల హరివిల్లు చిగురించింది. రాష్ట్రంలో కురుస్తున్న వర్షాలకు అన్నదాతల్లో ఆనందం వెల్లువిరిస్తోంది.. ఏటేకేడు పెరిగి పోతున్న అప్పల ఊబిలోకి కూరుకుపోతున్న రైతులు ఈ ఏడాది ఖరీఫ్ సీజన్‌తోనైనా కష్టాల నుంచి గట్టెక్కుతామనే మనోధైర్యంతో ముందుకు కదులుతున్నారు. అయితే ఈ సారి సాగుపైనే దృష్టి సారించి తమ అదృష్టాన్ని పరీక్షించుకునేందుకు సిద్ధమయ్యారు. ప్రకృతితో పాటు ప్రభుత్వం కరుణిస్తే అప్పల ఊబి నుంచి బయట పడవచ్చేనే గంపెడాశతో అన్నదాతలు ఎదురు చూస్తున్నారు. ఎక్కడ చూసిన పొలాల్లో విత్తు పనుల్లో రైతులు బిజిగా కనిపించారు..**

**కోసిగి మే 22, ప్రభాతవార్త :**

**సాగుకు సన్నద్ధం:**
తూర్పు మధ్య అరేబియా సముద్రం మీదుగా ఉత్తర కర్ణాటక-గోవా తీరాల నుండి కోస్తా ఆంధ్ర వరకు సముద్ర మట్టానికి 3.15కిలో.మీ ఎత్తు వరకుఆవర్తనం కొనసాగుతోంది..దీని ప్రభావంతో రాష్ట్రంలో మరో రెండు రోజులు మేఘావృత్తమైన వాతావరణంతో పాటు చెదురు మదురుగా భారీ వర్షాలుకురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు తెలుపుతుండడంతో నైరుతి రుతి పవనాలు రాష్ట్రంలోకి ప్రవేశించడానికి సిద్ధమవుతుండడంతో ఇక రాష్ట్రంలోకి సకాలంలో నైరుతి రుతుపవనాలు పలుకరించ వచ్చుని అన్నదాత ఖరీఫ్ సీజన్‌కు సన్నద్ధమయ్యాడు.

**భౌగోళిక పరిస్థితులు:**
ఆదోని డివిజన్‌లో సుమారు 1.57 లక్షల ఎకరాల భౌగోళిక విస్తీర్ణం సాగు చేసేందుకు అనువైన భూములు ఉన్నట్లు వ్యవసాయాధికారులు తెలియజేస్తున్నారు. ఈ ఏడాది ఖరీఫ్ సీజన్‌లో దాదాపు 1.35 లక్షల ఎకరాల్లో సాగు చేసేందుకు రైతులు సిద్ధమవుతున్నారు. అత్యధికంగా మెట్ట సాగు చేసేందుకు రైతులు ఆసక్తి చూపుతున్నారు. ఇందులో భాగంగా 1.15 లక్షల ఎకరాల్లో మిర్చి, పత్తి, మొక్క జొన్న, శనగ, ఆముదాలు, తదితర పంటలు సాగుచేయనున్నట్లు సమాచారం..ఇక మిగిలిన చోట్ల అనగా ఆయకట్టు ఉన్న చోట 25వేల ఎకరాల్లో మాగాణి సాగుచేసే అవకాశం ఉందని తెలియజేస్తున్నారు. ఇక కోసిగి మండలంలో ఎక్కువ శాతం రైతులు మిర్చి, పత్తి పండించే రైతులున్నారు. ఈ ఏడాది అధికంగా పత్తి పంట పండించే అవకాశం ఉంది. కోసిగి మండలంలో ఈ ఖరీఫ్‌కు 30వేల ఎకరాల్లో సాగు విస్తీర్ణం ఉంది. ఇందులో 11వేల ఎకరాల్లో మిర్చి, పత్తి సాగు చేసే అవకాశం ఉన్నట్లు, 7500 ఎకరాల్లో శనగ, మిగత చోట్ల ఆముదాలు, ఇతర పంటలు సాగుకు సన్నద్ధమవుతున్నారు.

**ఖరీఫ్ సాగుకు ప్రధాన సమస్యలు:**
మంత్రాలయం సబ్ డివిజన్ పరిదిలో ఎల్ఎల్‌సి, తుంగభద్ర ఆయకట్టు చివరి

• వివరాలు 3లో

## ప్రమాదసూచికల బోర్డు ఏర్పాటు

**: వార్త ప్రభావం**

**రుద్రవరం, మే 22, ప్రభాతవార్త**
మండలంలోని కొండమాయపల్లె నుంచి రుద్రవరం మీదుగా నరసాపురం వరకు గతంలో నిలిచి పోయిన పనులకు సంబంధించి పదిహేనురోజుల క్రితం కాంట్రాక్టరు గుంతలు తవ్వి వదిలేశారు. ఈ అంశంపై వార్త దినపత్రికలో ఈనెల 22న "తవ్వారు-వదిలేశారు"అన్న శీర్షికన వార్త ప్రచురితమైంది. స్పందించిన ఆర్అండ్‌బి అధికారులు వర్క్ ఇన్ ప్రొగ్రెస్, రహదారి నిర్మాణంలో ఉన్నది నిదానంగా వెళ్లవలెను అని ప్రమాద సూచిక బోర్డు ఏరా ్పటుచేశారు. ప్రమాదాలపై అప్రమత్తం చేస్తూ బోర్డు ఏర్పాటు చేసేందుకు ప్రత్యేక చొరవ చూపిన వార్తదినపత్రికకు ప్రజలు కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు.




## శ్రీశైలం నియోజకవర్గంలో..
# సచివాలయ అడ్మిన్‌ల బదిలీలపై.. రంగం

**: చెప్పినమాట వినకపోతే బదిలీల వేటు తప్పదు**
**: శ్రీశైలం నియోజకవర్గం ఎంఎల్‌ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి**
**: నియోజకవర్గంలో నాయకులతో, ప్రజలతో కలసికట్టుగా పనిచేస్తే అవకాశం**
**: మున్సిపాలిటి ఆదాయానికి గండికొడుతున్న అడ్మిన్‌లపై చర్యలు**

**ఆత్మకూరు,మే22,ప్రభాతవార్త:**
గడిచిన వైసిపి ఐదేళ్ళ పరిపాలనలో ప్రజల వద్దకే ప్రజా పరిపాలన అంటూ సచివాలయ ఉద్యోగులను ఏర్పాటు చేసి ప్రజల వద్దకే పాలన అని చెప్పిన మాటలు నేడు కనుమరుగు అవుతున్న నేపథ ్యంలో శ్రీశైలం నియోజకవర ్గంలో సచివాలయ అడ్మిన్‌లను ఉద్యోగులను బదిలీ చేసేందుకు రంగం సిద్దం చేస్తున్నట్లు సమాచారం. నియోజకవర్గంలోని మహానంది, బండిఆత్మకూరు, వెలుగోడు, శ్రీశైలం, ఆత్మకూరు, సున్నిపెంట మండలాల పరిధిలోని గ్రామీణ ప్రాంతాల వరకు అడ్మిన్‌లు, సచివాలయ ఉద్యోగులను తప్పని సరిగ్గా బదిలీలు చేయకతప్పదని శ్రీశైలం ఎంఎల్‌ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి మిని మహానాడు సభలో మాట్లాడారు. ఈ నేపథ్యంలోనే గ్రామీణ ప్రాంతాలలో కొందరు అడ్మిన్‌లు ప్రజలకు రేషన్‌కార్డులు, పెన్షన్ ఇతర ప్రభుత్వ పథకాలు కావాలని వెళ్లితే సర్వర్ పనిచేయడం లేదని చెప్పి కార్యాలయాల చుట్టు తిప్పుతున్నారనే విషయాని ఎంఎల్‌ఏ దృష్టికి ప్రజలు తీసుకోని రావడంతో బదిలీలు చేయాలని ఉన్నతాధికారులకు ఆదేశించిన్నట్లు సమాచారం. ఆత్మకూరు మున్సిపాలిటిలో కొందరు అడ్మిన్‌లు సచివాలయాలలో నేటికి వైసిపి పరిపాలన తలిపించే విదంగా కేవలం వైసిపి నాయకులకు, కార్యకర్తలకు నమ్ముకున్న వారికి పనులు చేయిస్తున్నారు. మరోవైపు ఇంటి పన్ను వివాద విషయాలలో అడ్మిన్‌లు దగ్గర ఉండి కోర్టు నోటీష్‌లు ఇప్పించే వరకు వారి పరిపాలన కొనసాగించడం మరో విశేషం. నెలల తరబడి సచివాయలం చుట్టు తిరిగిన కేవలం పన్నుల వేసేందుకు సెలవులపై వెళ్తాన్నామని చెప్పి తప్పించుకున్న అడ్మిన్‌లపై టిడిపి నాయకులు, కార్యకర్తలు ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు మరో సమాచారం. సామాన్యునికి కొందరు అడ్మిన్‌లు చేసే తప్పిదాల వలన సరైన న్యాయం జరగకపోవడంతో నియోజకవర్గంలో ఎంఎల్‌ఏ తీసుకున్న ఈ నిర్ణయానికి ప్రజలు హర్శం వ్యక్తం చేస్తున్నారు. గడిచిన ఐదేళ్లలో దాటిని అడ్మిన్‌లను శ్రీశైలం నియోజకవర్గంలో ఉంచే ప్రసక్తే లేదని ఎంఎల్‌ఏ చెప్పడంతో గ్రామీణ ప్రాంతాల నుంచి పట్టణాల వరకు సచివాలయ అడ్మిన్‌లతో పాటు ఉద్యోగులను బదిలీలు చేసే విదంగా నాయకులు, కార్యకర్తలు జాబితా తయారు చేయాలని ఎంఎల్‌ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి మిని మహానాడు సభలో ఆదేశించారు. ఈ నేపథ్యంలోనే సచివాలయ అడ్మిన్‌లు చేస్తున్న వైసిపి పరిపాలనపై ఎన్‌డిఏ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించి పేద ప్రజలకు అందించాల్సిన సంక్షేమ పథకాలను నేరుగా వచ్చే విదంగా బదిలీలు రంగం సిద్దం చేస్తున్నామని ఎంఎల ఏ ఉన్నతాధికారులకు ఆదేశించిన్నట్లు విశ్వసనీయమైన సమాచారం.

## యోగ ఆంధ్రా యాప్‌లో 7లక్షల మందిని రిజిష్టర్ చేయించండి

**– జిల్లా కలెక్టరు రాజకుమారి గణియా**

**నంద్యాల, మే 22, ప్రభాతవార్త ప్రతినిధి**



జిల్లాలోని 7లక్షలమందిని యోగ ఆంధ్రాయాప్‌లో ఈనెల 27వ తేదీలోగా నమోదు చేయించాలని నంద్యాల జిల్లా కలెక్టరు జి.రాజకుమారి సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్‌లో యోగ ఆంధ్రా 2025 కార్యక్రమాల అమలుపై ఎంపిడిఓలు, తహశీల్దార్లు, మున్సిపల్ కమీషనర్లు, స్పెషల్ ఆఫీసర్లతో సమీక్ష నిర్వహించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో జాయింటు కలెక్టరు విష్ణుచరణ్, డిఆర్‌ఓ రామునాయక్, జిల్లా అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు మాట్లాడుతూ ఈనెల 21నుంచి నెలరోజుల పాటు యోగామాసోత్సవాలను నిర్వహిస్తున్నామన్నారు. శిక్షణ పొందిన శిక్షకులు మండల స్థాయిలో 200మందికి శిక్షణ ఇస్తారన్నారు. ఈ అంశంలో ఎంపిడిఓలు, మున్సిపల్ కమీషనర్లు తహశీల్దార్లు, స్పెషల్ ఆఫీసర్లు ప్రత్యేక శ్రద్ద చూపాలన్నారు. మున్సిపల్ పట్టణాల్లో జనసంచారం ఉన్న ప్రాంతాల్లో యోగాకు సంబంధించి పెయింటింగ్స్ వేయాలని మునిసపల్ కమీషనర్లను కలెక్టరు ఆదేశించారు. మే1, జూన్ 7న మహానంది, జూన్ 13న బెలూంగుహలు, జూన్20న పచ్చర్ల జంగిల్‌క్యాంప్‌లో యోగా నిర్వహణకు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. జూన్ 16న 5వేలమంది విద్యార్థులతో యోగకార్యక్రమం చేపట్టేందుకు చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమీషనర్లను ఆదేశించారు. జిల్లా స్థాయిలో గెలుపొందిన వారు విశాఖపట్నంలో ప్రధాన మంత్రి పాల్గొనే కార్యక్రమంలో పాల్గొనే అవకాశముంద న్నారు. జిల్లాలోని అన్ని ప్రభుత ్వ కార్యాలయాల వద్ద యోగ ఆంధ్రా-2025కు సంబంధించి పోస్టర్లను ఏర్పాటుచేసేలా చూడాలని కలెక్టరు ఆదేశించారు.

# పల్లెసీమలలో.. బెల్ట్ షాపుల జోరు

- ఏరులై పారుతున్న నాటుసారా..
- జలదుర్గం కేరాఫ్ బెల్ట్ షాపులు
- అధికారుల నియంత్రణ నిల్ బెల్ట్ షాపులకు డిపాజిట్లు
- సిండికేట్ గా మారిన మద్యం వ్యాపారులు



**మందుబాబులం మేము మందుబాబులం అనే సన్నివేశాలు సినిమాలలో కాదు పల్లెసీమలలో కనిపిస్తున్నాయి. నీటి సమస్య ఉన్న గ్రామాలు ఉన్నాయి కాని బెల్ట్ షాపులు లేని గ్రామం లేదంటే అతిశయోక్తి కాదు. గ్రామాలలో గుక్కెడు నీరు దొరకడం లేదు కాని మద్యం ఏరులై పారుతోంది. నేడు మద్యం షాపులకు పల్లెలు బెల్ట్ షాపులకు కేరాఫ్ గా మారాయి.మండలంలో నాటుసారా, అక్రమ మద్యానికి నిలయాలుగా మారుతున్న పల్లెలపై.. ప్రభాతవార్త కథనం.**

**ప్యాపిలి మే22ప్రభాతవార్త:**
మండలంలోని జలదుర్గం, ఊటకొండ, గార్లదిన్నె, మాదవరం, రామకృష్ణాపురం, రాచర్ల, అలేబాద్, అలేబాదుతాండా, బూరుగల గ్రామాలలో బెల్ట్ షాపులు విచ్చలవిడిగా ఉన్నట్లు వినికిడి. మండలంలోని గార్లదిన్నె, మాదవరం, రామకృష్ణాపురం, రాచర్ల, అలేబాద్, అలేబాదు తాండా, బూరుగల గ్రామాలతో పాటు మరికొన్ని గ్రామాలు నాటుసారా నిలయాలుగా మారాయని చెపుతున్నారు. గ్రామాలలో బెల్ట్ షాపు పెట్టుకోవాలంటే మద్యం సిండికేట్ వ్యాపారులకు డిపాజిట్ చెల్లించాలని సెలవిస్తున్నారు. బెల్ట్ షాపులకు మద్యం షాపు నిర్వాహకులు మద్యంను పంపిస్తున్నారనే విమర్శలు ఉన్నాయి. నాటుసారా, అక్రమ మద్యంను అరికట్టాల్సిన ఎక్సైజ్ శాఖ అధికారులు మామూళ్ల మత్తులో జోగుతున్నారు. మామూళ్ళు ఇవ్వకపోతే కేసులు నమోదు చేసి వేదింపులకు గురి చేస్తారనే వాదనలు వినిపిస్తున్నాయి. జలదుర్గం గ్రామం బెల్ట్ షాపుల కేంద్రంగా మారిందనే వార్తలు వస్తున్నాయి. సంపాదన అంతా సారా, మద్యం తాగడానికే ఖర్చు పెట్టీ కుటుంబాలను వీధి పాలు చేస్తున్నారని మహిళలు వాపోతున్నారు. గ్రామాలలో జోరుగా సాగుతున్న బెల్ట్ షాపులను నివారించాల్సిన పోలీసులు కూడ తమ పని కాదన్నట్లు చెపుతారు కానీ మామూళ్ళు మాత్రం ఇవ్వాల్సిందేనని హుకుం జారీ చేస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైన ఉన్నతాధికారులు స్పందించి పల్లెసీమలను నాశనం చేస్తున్న బెల్ట్ షాపులను నివారించి కుటుంబాలను కాపాడాలని మహిళలు కోరారు...

## భక్తిశ్రద్ధలతో శ్రీహనుమాన్ జయంతి వేడుకలు

**: రవ్వలకొండ బాలాంజనేయస్వామి దేవస్థానంలో బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే కాటసాని దంపతులు పూజలు**
**: భక్తులకు మాజీ ఎమ్మెల్యే కాటసాని దంపతుల అన్నదా వితరణ**



**బనగానపల్లె, మే 22,ప్రభాతవార్తః**
బనగానపల్లె మండలంలో శ్రీరామభక్త హనుమాన్ జయంతి వేడుకలు అత్యంత భక్తిశ్రద్ధలతో వైభవంగా జరిగాయి. శ్రీరామనామ స్మరణతో ఆలయ ప్రాంగణాలు మారుమోగాయి. వేకువజామునే గర్భాలయంలో స్వామివారి మూల విగ్రహానికి ఆలయ అర్చకులు వివిధ కల పుష్పాలతోవిశేష అలంకరణలు చేసి అర్చనలు, అభిషేకాలు చేసి స్వామివారిని భక్తులకు దర్శనం కలి ్పంచారు. మండలంలోని పలు హనుమాన్ రామాలయాలకు అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు. బనగానపల్లె పట్టణంలోని రవ్వలకొండపై వెలసిన శ్రీబాలాంజనేయస్వామి దేవస్థానంలో మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి ఆయన సతీమణి కాటసాని జయమ్మలు ఆలయానికి వచ్చి స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈసందర ్భంగా భక్తులకు మాజీ ఎమ్మెల్యే కాటసాని దంపతుల ఆధ్వర్యంలో మధ్యాహ్నం అన్నదాన వితరణ కార్యక్రమం చేశారు. ఇలా ఉండగా బనగానపల్లె పట్టణంలోని శ్రీఆంజనేయస్వామి దేవాలయం, కొండపేట పెద్ద ఆంజనేయస్వామి దేవస్థానంలో ఉదయం నుండి భక్తులు తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. భక్తులకు అయా దేవస్థానం ఆలయ కమిటీ వారు అన్నదాన వితరణ కార్యక్రమం చేపట్టారు. రాత్రి ఆలయాల్లో భజనలు, కోలాటాలు, శ్రీరామసంకీర్తన నామ జపాలు, ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. సాయంత్రం కొండపేట పెద్ద ఆంజనేయస్వామి దేవస్థానం నుండి హనుమాన్ శోభాయాత్ర వివిధ హిందూ సంఘాల ఆధ్వర్యంలో అత్యంత శోభాయమానంగా నిర్వహించారు. ఈకార్యక్రమంలో అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# బాగా చదివి బంగారు భవిష్యత్తు సాధించాలి : కర్నూలు ఎంపి

**కల్లూరు, మే 22, ప్రభాతవార్త :**
కురువ విద్యార్థినీ విద్యార్థులు బాగా చదివి బంగారు భవిష్యత్తు సాధించాలని కర్నూలు ఎంపి బస్తిపాటి నాగరాజు ఆకాంక్షించారు. కర్నూలు లోని జిల్లా పరిషత్ ఆవరణంలోని ఎంపిపి హాలు నందు పదవతరగతి, ఇంటర్మీడియట్‌లో మంచిమార్కులు సాధించిన 135 కురువ విద్యార్థినీ విద్యార్థులు గురువారం ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమానికి సంఘం ప్రధాన కార్యదర్శి ఎం.కె.రంగస్వామి అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథులుగా ఎంపి బస్తిపాటి నాగరాజు, జిల్లా అధ్యక్షులు పత్తికొండశ్రీనివాసులు, రాష్ట్రవర్కింగ్ ప్రెసిడెంట్ గుడిసె శివన్న, సెట్కూరు సిఇఓ



వేణుగోపాల్, కల్లూరు తహశీల్దారు ఆంజనేయులు, అమిలియో లక్ష్మి ్మప్రసాద్‌లు పాల్గొని విద్యార్థినీ విద్యార్థులకు ప్రోత్సాహకబహుమతులు, జ్ఞా పికలు, ధృవపత్రాలతో పాటు నగదుబహుమతిని అందజేశారు. ఈ సందర్భంగా ఎంపి నాగరాజు మాట్లాడుతూ విద్యార్థులు అత ్యధిక మార్కులు సాధించినందుకు ఆనందంగా ఉందన్నారు. కష్టపడి చదివి ఉన్నతశిఖరాలకు చేరుకుని గ్రామానికి, తల్లిదండ్రులకు పేరుతేవాలని ఆకాంక్షించారు. గొర్రెలకా పరులుగా కాకుండ విద్యావేత్తలుగా ఎదిగి ఆదర్శంగా నిలవాలన్నారు. తల్లిదండ్రులు పిల్లలను బాగా చదివించి మంచి భవిష్యత్తును అందించాలన్నారు. అందుబాటులో ఉన్న ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని విద్యార్థులు ఉజ్వలభవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని కోరారు. ఏ సమస్య వచ్చిన తన దృష్టికి తెస్తే పరిష్కారానికి కృషి చేస్తానని ఎంపి తెలిపారు. ఈ సమావేశంలో భానుశంకర్, గడ్డంరామక్రిష్ణ, సిత్రాసత్య నారాయణమ్మ, కర్నూలు జిల్లా కురువసంఘం ఉపా ధ్యక్షులు పెద్దపాడుధనుంజయ, తిమ్మాపురం ఉరుకుంద, కత్తిశంకర్, వెంకటేశ్వర్లు, కోశాధికారి కెసి.నాగన్న, మహిళాసంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు లీలమ్మ, అనితమ ్మ, గౌరవ సలహాదారులు కె.క్రిష్ణన్న, పాల సుంకన్న, బిసి.తిరుపాల్, వెంకటేశ్వర్లు, రేమటసర్పంచ్ వెంకన్న, అంపయ్య, పెద్దపాడుపుల్లన్న, నాగేంద్ర, ఎల్లయ్య, హనుమంతు, తదితరులు పాల్గొన్నారు.


# వైభవంగా శ్రీ హనుమాన్ జయంతి వేడుకలు

**కోడుమూరు,మే 22, ప్రభాతవార్త :** కోడుమూరు మండలంలో ఆయా గ్రామాలల్లో వెలసిన శ్రీ ఆంజినేయ స్వామి ఆలయాలల్లో గురువారం వైభవంగా శ్రీ హనుమాన్ జయంతి వేడుకలు జరిగాయి. మండలంలోని శ్రీ గిడ్డాంజినేయ స్వామి సన్నిధిలో జరిగిన స్వామి జయంతి వేడుకలకు భారీగా భక్తులు తరలొచ్చారు. ప్రతి ఏటా జరిగే ఈ వేడుకలను ఈ ఏడాది కూడా ఆలయ కమిటి నిర్వాహకులు ఘనంగా నిర్వహించారు. స్వామిని దర్శించుకునేందుకు భక్తులు భారీగా తరలొచ్చి శ్రీ ఆంజినేయ స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు. జయంతి ఉత్స వాల సందర్భంగా కోడుమూరు జడ్పీటీసీ సభ్యులు బరుసు రఘునాథ్‌రెడ్డి, గోపాల్‌రెడ్డిలు స్వామి సన్నిధిలో ప్రత్యేక పూజలు గావించారు. అదే విధంగా జిల్లా ఆర్యవైశ్య సంఘం ఉపాధ్యక్షులు లింగం బాలక్రిష్ణయ్య కూడా స్వామి వారి సన్నిధిలో ఆలయ అర్చకులతో ప్రత్యేక పూజాకార్యక్రమాలను జరిపించుకున్నారు. అలాగే పట్టణంలోని పలుచోట్ల ఉన్న శ్రీ ఆంజినేయ స్వామి సని న్ధి దగ్గర జయంతి వేడుకలకు వచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమాలను నిర్వహించారు.



**వైభవంగా సాగిన శ్రీ హనుమాన్ రథోవత్స వేడుకలు :** వెంకటగిరి గ్రామంలో శ్రీ ఆంజినేయ స్వామి జయంతి వేడుకల సందర్భంగా గురువారం సాయంత్రం నిర్వహించిన స్వామి వారి రథోత్స వ వేడుకలు వైభవంగా సాగాయి. ఈ వేడుకలకు కోడుమూరు నియోజకవర్గ వైసీపీ సమన్వయకర్త కోట్ల హర్షవర్ధన్‌రెడ్డి హాజరయ్యారు. ఆ తరువాత జరిగిన రథోత్స వ వేడుకలల్లో పాల్గొన్నారు. ఈ వేడుకలను తలకించేందుకు ఆయా గ్రామాల భక్తులు భారీగా తరలొచ్చి స్వామి రథోత్స వ వేడుకలను తిలకించారు.

**శ్రీ హనుమాన్ శోభాయాత్రకు పోటెత్తిన జనం :** శ్రీ ఆంజినేయ స్వామి జయంతి వేడుకల సందర్భంగా సాయంత్రం శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ చైర్మన్



ఎద్దుల మహేశ్వరరెడ్డి శ్రీ హనుమాన్ శోభాయాత్రను ప్రారంభించారు. ఈ యాత్రలో స్వామి భక్తులు భక్తులు పోటెత్తారు. పట్టణ పురవీధులగుండా సాగిన ఈ యాత్ర స్థానిక శ్రీరామాల దేవాలయం వారకు సాగింది. ఈ యాత్రల్లో భక్తులంతా జై .. శ్రీరామ్ ... జైజై ... శ్రీరామ్ అంటూ పెద్ద పెట్టున నినాదాలు చేసుకుంటూ భక్తిని చాటుకున్నారు. ఈ యాత్రలో అన్ని వర్గాల ప్రజలంతా పాల్గొని శ్రీ హనుమాన్ శోభాయాత్రను విజయవంతం చేశారు.

## ఘనంగా ఆంజనేయుడి జన్మదినోత్సవ వేడుకలు

**– హనుమాన్ ఆలయాలకు భారీగా తరలివచ్చిన భక్తులు**

**– ప్రత్యేక అలంకరణలో దర్శనమిచ్చిన పంచముఖ ఆంజనేయస్వామి**

**గడివేముల, మే22, ప్రభాతవార్త;**



గడివేముల మండలవ్యాప్తంగా గురువారంనాడు హనుమాన్ జన్మదినోత్స వ వేడుకలను ఆంజనేయస్వామి దేవాలయాల్లో ఘనంగా జరిగాయి. మండలకేంద్రమైన గడివేములలోని పంచముఖ ఆంజనేయస్వామి దేవాలయం, శ్రీ సీతారామాంజనేయస్వామి దేవాలయాల్లో ఆంజనేయస్వామి వారిని ప్రత్యేకంగా అలంకరించి పూజలు నిర్వహించారు. స్థా నిక పంచముఖ ఆంజనేయస్వామి దేవాలయంలో గ్రామ ప్రధాన అర్చకులు ఆలయ పూజారి కొండూరు ఆదినారాయణశర్మ స్వామివారికి జలాభిషేకం నిర్వహించారు. అనంతరం పంచా మృతాభిషేకం, కుంకుమార్చన, ఆకుపూజ తదితర పూజలు నిర్వహించారు. స్వామివారిని ప్రత్యేకంగా వివిధ రకాల పుష్పాలు, పండ్లతో అలంకరించారు. భక్తులు ఉదయం నుంచి పెద్ద ఎత్తున ఆలయానికి చేరుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం స్వామివారి దర్శనార్థం వచ్చిన భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. అలాగే స్థా నిక సీతారామాంజనేయస్వామి ఆలయంలో అర్చకులు కేశవయ్య ఇందిరా వరదాచార్యులు ఆధ్వర్యంలో ఘనంగా పూజలు చేపట్టారు. బభ్తులు పెద్ద ఎత్తున ఆలయానికి చేరుకుని హనుమాన్ నామాలను పటిస్తూ హనుమాన్ జయంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు.

## రుద్రవరంలో ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు

**రుద్రవరం, మే 22, ప్రభాతవార్త:**



మండలకేంద్రమైన రుద్రవరంలో గురువారం హనుమాన జయంతి వేడుకలను ఆలయప్రధాన అర్చ కులు వారణాసిగోపిశర్మ ఆధ్వ ర్యంలో భక్తులు ఘనంగా నిర్వ హించారు. గ్రామంలోని పడమట వీధిలో వెలసిన ఆంజనేయస్వామికి భక్తులు భక్తిశ్రద్దలతో విశేషపూజలు జరిపారు .ఆంజనేయస్వామిని గ్రామోత్స వంలో భాగంగా ప్రధానవీధులలో ఊరేగించారు. భక్తులు స్వామివారిని దర్శించి కొబ్బరికాయ, పూలు సమర్పించి పూజలు నిర్వహించారు. గ్రామోత్స వంలో బాలబాలికల కోలాటం చూపరులను విశేషంగా ఆకట్టుకుంది. రుద్రవరంతో పాటు సమీప గ్రామాల ప్రజలు వేడుకల్లో పాలొ్గని స్వామిని దర్శించారు. వేడుకల్లో పాల్గొన్న భక్తులకు నిర్వాహకులు అనప్రసాదవితరణ చేశారు.

**–చర్చినీయాంశంగా మారిన ఆర్యవైశ్యులపై కేసులు**

**–కేసులపై మౌనంగా ఉన్న ఆర్యవైశ్యపెద్దలు**

**–ఆందోళనలో ఆర్యవైశ్యులు**

**నంద్యాల, మే 22, ప్రభాతవార్త ప్రతినిధి;**

నంద్యాల జిల్లాలో చోటుచేసుకుంటున్న వరుస ఘటనలు ఆర్యవైశ్యులను ఆందోళనకు గురిచేస్తున్నాయి. గతంలో రియల్‌ఎస్టేట్ వ్యాపారి సత్యమయ్యపై ఓ సామాజిక వర్గం దాడిచేయడంతో ఆర్యవైశ్యులు ఒక త్రాటిపైకి వచ్చి నిరసన వ్యక్తం చేయగా దాడి చేసిన వారిపై కేసు నమోదుతో పాటు శిక్షపడిన సంగతి విదితమే. ఆత్మకూరు పట్టణంలో వైకాపా మద్దతుదారుడు పువ్వాడిభాస్కర్‌పై నడిరోడ్డులో దాడిచేయగా ఎవరు స్పందించలేదు. ఈ పరిస్థితి ఇలా ఉంటే నంద్యాలలో ఒక సమావేశంలో భాస్కర్ మాట్లాడుతూ దాడులు జరిగితే స్పందించలేదని శాలువాలు, దండలు, ఉచితంగా భోజనాలు పెడితే తినడానికి తప్ప పనికిరారని చెప్పిన అంశం అందరికి విదితమే. జిల్లా పెద్దలు స్పందిస్తారని నచ్చజెప్పినా నేటికి న్యాయం జరుగకపోవడం గమనార్హం. ఇటీవల పద్మావతినగర్‌లో భవనాశి వాసుపై కేసు నమోదు చేశారు. నేతలపై ఆరోపణలు చేసిన రమణపై కేసులు నమోదు చేశారు. ఓస్థలవివాదంలో జరిగిన సంఘటనల్లో కౌన్సిలర్ ఖండేశ్యాం సుందర్‌లాల్, బింగుమళ్ల శ్యాంసుందర్‌గుప్తా, ఆనంద్‌గురూజీ, ఎటుజెడ్ బాబులపై కేసులు నమోదు అయా ్యయి. తాజాగా బంగారువ్యాపారి సురేష్‌పై ఎస్‌సి, ఎస్‌టి కేసు నమోదు కావడంతో ఆర్యవైశ్యులు భయపడుతున్నారు. చట్టం తన పని తాను చేసుకుంటూ పోతే తపు ్పలేదు. పోలీస్‌శాఖ వారి పనివారు చేస్తున్నారు. విషయం ఏమిటంటే ఆర్యవైశ్య పెద్దలు జోక్యం చేసుకుని సమస్యలు పెద్దవి కాకుండ చూడాల్సి ఉంది. ఆర్యవైశ్య పెద్దలు మౌనం వీడి ఇరువర్గాలతో మాట్లాడి సమస ్య పరిష్కరించాలని కోరుతున్నారు.

## మృతుల కుటుంంబాలకు ఆర్థిక సాయం

**నంద్యాల, మే 22, ప్రభాతవార్త ప్రతినిధి:**



మహానంది దేవస్థానంలోని నాగానంది సదనం వసతిగృహాలు కూల్చివేస్తున్న సమయంలో ప్రమాదవశాత్తూ మృతిచెందిన వారి కుటుంబాలకు గురువారం ఆర్థిక సాయం అందజేశారు. ఆలయ ఇఓ నల్లకాల్వశ్రీనివాసరెడ్డి, దేవాదాయశాఖ కమీషనర్ బుధవారం ఉత్తర్వులు జా చేయడంతో ఈ సాయాన్ని అందించారు. వసతిగృహాలు కూల్చుతున్న సమయంలో ప్రమాదవశాత్తూ కూలీపనికి వచ్చి పెద్దకొట్టాల గ్రామానికి చెందిన గుత్తివెంకటరాముడు, తాటివర్తి వెంకటేశ్వర్లుల కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ.లక్ష ప్రకారం రెండులక్షలను చెక్కుల రూపంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ఎఇఓ మధు, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ సుబ్బారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## గ్రంథాలకు నిలయాలు గ్రంథాలయాలు

**– గ్రంథాలయ అధికారిణి మద్దమ్మ**

**పగిడ్యాల,మే 22,ప్రభాతవార్త:**



గ్రంథాలకు నిలయాలు గ్రంథాలయాలనీ గ్రంథాలయ అధికారిణి కె.మద్దమ్మ అన్నారు. స్థానిక గ్రంథాలయంలో గురువారం వేసవి పునశ్చరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రంథాలయ అధికారిణి మద్దమ్మ మాట్లాడుతూ అన్నిరకాల పుస ్తకాలు ఎవరి దగ్గరలభించవనీ గ్రంథాలయంలో అన్నిరకాల పుస్తకాలు గ్రంథాలయంలో లభిస్తాయన్నారు. ఇక్కడ వుచితంగా పెద్ద పెద్ద గ్రంథాలు కూడా చదువుకొనిఅవకాశం వుందన్నారు. విద్యా ర్థులకు సంబంధించిన అన్నిరకాల పుస్తకాలు లభిస్తాయనీ, కావున పుస్తకపఠన ద్వారా విజ్ఞానాన్ని అభివృద్ధి చేసుకోవాలనీ అన్నారు. పంచతంత్రకథలలో "మంచి మిత్రుడు " అనే కథను విద్యార్థులకు గ్రంథాలయ అధికారిణి కె.మద్దమ్మ వివరించారు. విద్యార్థులు క్యారమ్స్, క్రికెట్ స్కిప్పింగ్ ఆటలు ఆడుకోగావారికి మజ్జిగ, అందజేశారు.ఈ కార్యక్రమంలో జెడ్పీపాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## చెక్‌పోస్ట్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎక్సైజ్ డైరెక్టర్

**–అక్రమ మద్యాన్ని అరికట్టాలని ఆదేశాలు జారీ**

**–నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు**



**మంత్రాలయం,మే 22,ప్రభాతవార్త:** మండల పరిధిలోని మాధవరం గ్రామంలో ఉన్న ఆంధ్ర,కర్ణాటక అంతర్రాష్ట్ర చెక్‌పోస్ట్‌ను రాష్ట్ర ఎన్‌ఫోర్ ్సమెంట్ ప్రొహిబిషన్,అండ్ ఎక్సై ్సజ్ డైరెక్టర్ రాహుల్‌దేవ్‌శర్మ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.రికార్డులను పరిశీలించారు.సిసి కెమెరాలపనితీరును అధికారులను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెక్‌పోస్ట్ గుండా కర్ణాటక మద్యాన్ని అరికట్టాలన్నారు.మద్యం,గుట్కా,పాన్‌మసాలా,రేషన్‌బియ్యం,ఇసుక తదితర అక్రమాలకు అడ్డుకట్ట వేయాలన్నారు.ఎక్సై ్సజ్ సిబ్బంది విధులపట్ల నిర్లక్ష్యం వహిస్తే వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు.వీరివెంట డిప్యూటీ కమీషనర్ పోతుల శ్రీదేవి,అసిస్టెంట్ కమీషనర్ హనుమంత రావు,సూపరిండెంట్ సుధీర్‌బాబు,ఎమ్మిగనూరు సిఐ రమేష్‌రెడ్డి,ఎస్‌ఐ రమణారెడ్డి,హెడ్ కానిస్టేబుల్ ్స షేక్ మహమ్మద్,రామకృష్ణ,గులకన్న,కానిస్టేబుల్ శ్రవణ్‌కుమార్ తదితరులు ఉన్నారు.

## పగిడ్యాలలో వీధి నాటకము ద్వారా హెచ్‌ఐవిపై అవగాహన కార్యక్రమం

**పగిడ్యాల, మే 22,ప్రభాతవార్త:**



ఆంధ్రప్రదేశ్ ఎయిడ్స్ నియంత్రణ మండలి ప్రాజెక్టు డైరెక్టర్ ఆద శాలమేరకు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ జిల్లా ఎయిడ్స్‌నివారణ ,నియంత్రణ విభాగం ఆధ్వర్యంలో గురువారం మండల కేంద్రమైన పగిడ్యాల బస్టాండులో హెచ్‌ఐవి (ఎయిడ్స్) పై అవగాహన కార్యక్రమం నిరహిం చారు. నారాయణ కళాజాత బృందం ద్వారా హెచ్‌ఐవి ఎయిడ్స్‌రాకుండా తీసుకోవలసిన జాగ్రత్తల గురించి వివరించారు. హెచ్‌ఐవి ఎయిడ్స్‌సంక్రమించే మార్గాలు అందుబాటులో ఉన్న సేవలు చికిత్స కేంద్రాలు తదుపరి వాటితో పాటు హెచ్‌ఐవి గురించి సుఖరోగాల గురించి కండోమ్ వాడే విధానం హెచ్‌ఐవి టిబిపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో హాండ్స్ ప్రాజెక్టు మేనేజరు నర్సిం ఒహులు, నారాయణ కళాజాతర బృందం, సిబ్బంది సంతోషమ్మ, ఔట్రెస్ వర్కర్స్ సిబ్బంది మేరి, పద్మ, నాగసరోజ, సులోచనమ్మ, ట్రాన్స్ జెండర్సు జెమిలాబీ, అరుణ తదితరుల పాల్గొన్నారు.

## ఆర్‌టిసి బస్సులో గుండెపోటుతో వ్యక్తి మృతి

**రుద్రవరం, మే 22, ప్రభాతవార్త:**



మండలకేంద్రమైన రుద్రవరం జిల్లా పరిషత్ పాఠశాల సమీపంలో నివాసముంటున్న రుద్రవరానికి చెందిన గాజుల హుస్సే న్‌బాష(55) గుండెపోటుతో మృతిచెందినట్లు బంధువులు తెలిపారు. నంద్యాల నుంచి బుధవారం రాత్రి రుద్రవరానికి వస్తుండగా మార్గమధ్యంలో గుండెపోటు రావడంతో ఆర్‌టిసి బస్సులోనే మృతిచెందినట్లు బంధువులు తెలిపారు. మృతుడికి భార్య మున్ని, కుమార్తె ఉన్నారు.

## వైభవంగా శ్రీ అభయాంజనేయస్వామి రథోత్సవం

**ఆదోని అర్బన్,మే 22,ప్రభాతవార్త:**

హనుమాన్ జయంతి సందర్భంగా పట్టణంలోని అంబేద్కర్ నగర్‌లో వెలసిన శ్రీ అభయాంజనేయస్వామి 26వ రథోత్స వ వేడుకలు గురువారం అంగరంగ వైభవంగా జరిగాయి. ఉదయం శ్రీ అభయాంజనేయ స్వామికి యోగ కలశ ప్రవేశం,గణపతి పూజ,శివ,సీత రామ,లక్షణుల పూజ,నవగ్రహ పూజ, పంచామృతాభిషేకం తదితర పూజలు నిర్వహించారు. విచ్చేసిన భక్తులకు మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. సాయంత్రం స్వామి వారిని రథోత్స వం ఉంచి అత్యంత వైభవంగా మేళతాళాలతో పురవీధుల గుండా ఊరేగింపు నిర్వహించారు. 116కలశాలతో మహిళలు రథోత్స వం ముందు వెళ్లారు. శ్రీ అభయాంజనేయస్వామి రథోత్స వం సందర్భంగా పట్టణంలోని ఆయా పార్టీల రాజకీయ నాయకులు స్వామి వారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో పూజారులు శ్రీనివాసులు స్వామి,తిమ్మయ్య స్వామి,బాలాజీ,కాలనీ పెద్దలు తాయన్న, లక్ష్మినాయణ, చంద్రమోహన్,రామకృష్ణ,ఈరన్న,గంగాధర్,మునిస్వామి,నరసింహులు, మల్లేష్, బొబ్బిలి, ఉమాపతి, రంగన్న, యల్లప్ప ,మహిళలు,కాలనీవాసులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## రుసా పనుల నాణ్యతపై కమిటీ పరిశీలన



**కర్నూలు విద్య, మే 22, ప్రభాతవార్త:** క్లస్టర్ యూనివర్శిటి పరిధిలోని ప్రభుత్వ పురుషుల కళాశాల, సిల్వర్ జూబ్లి కళాశాల సుమారు రూ.55 కోట్లతో రుసా నిధులతో చేపట్టిన పనుల పురోగతి నాణ్యతపై క్లస్టర్ యూనివరి ్శటి రిజిష్టర్ డా.వెంకటేశ్వర్లు అధ్యక్షతన కమిటీ హాల్‌లో గురువారం సమావేశం నిర్వహించారు. ఈకమిటీలో రాయలసీమ యూనివర్శిటి రిజిష్టర్ డా.బోయ విజయ్‌కుమార్ నాయుడు, ద్రావిడ యూనివర్శిటి రిజిష్టర్ డా.వి కిరణ్‌కుమార్, కడప ఆర్జెడిసిఈ డి నాగలింగారెడ్డి, నంద్యాల ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఎన్ శశికళ, కడప సర్కిల్ ఏపీఈడబ్ల్యు ఐడిసిఎస్‌ఈఎస్ శివకుమార్, ఏపీఎంఎస్‌ఐడిఎస్ ఈఈ కె నివాస్‌రెడ్డి బృందం బిల్డింగులను పరిశీలించింది. బిల్డింగ్‌ల్లో నాణ్యత, క్యాంటిన్‌లో నాణ్యత, గ్రంథాలయాల నాణ్యత, శానిటేషన్ క్లాస్‌రూంలో నాణ్యత, ఫిల్లర్స్ నాణ్యత, తదితర అంశాలను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈసమావేశంలో క్లస్టర్ యూనివరి ్శటి సిల్వర్ జూబ్లి కళాశాల ప్రిన్సిపాల్ డా.జి శ్రీనివాస్, ప్రభుత్వ పురుషుల డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా.ఇందిరా శాంతి, కెవిఆర్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా.వెంకటరెడ్డి, కాంట్రాక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగవైభవంగా హనుమంతుని గ్రామోత్సవం



**అవుకు, మే 22, ప్రభాతవార్త:** అవుకు పట్టణంలోని రాజా వీధి సమీపంలో కొలువుతీరిన శ్రీఆంజనేయస్వామి దేవస్థానం నందు హనుమాన్ జయంతి సందర ్భంగా గురువారం ఉదయం అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని ఆలయ అర్చకులు హనుమంతునికి ఆకుపూజ మరియు ప్రత్యేక పూజలు నిర్వహించి ఊరేగింపుగా గ్రామంలోని పలు వీధుల్లో కొనసాగించి ప్రత్యేకంగా అలంకరించిమంగళవాయిద్యాల నడుమ కార్యక్రమంలో జై శ్రీరాం,జైజై శ్రీరాం నామ స్మరణల మధ్య పురవీధులు మారుమోగాయి. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని దర్శించుకున్నారు.

## బేతంచెర్లలో వైభవంగా హనుమాన్ శోభాయాత్ర



**బేతంచెర్ల, మే 22, ప్రభాతవార్త:** బేతంచెర్ల మండలంలో హనుమాన్ జయంతి సందర్భంగా నిర్వహించిన శోభాయాత్ర వైభవంగా జరిగాయి, మండలంలోని అయా గ్రామాల నందు కొలువైన ఆంజనేయస్వామి ఆలయాల్లో హనుమాన్ జయంతిని పురష్కరించుకొని ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు పూజలు నిర్వహించడం జరిగింది. అనంతరం అయా గ్రామాల్లో శోభాయాత్రను పురవీధుల గుండా వివిధ సాంస్కృతిక కార్యక్రమాల మధ్య నిర్వహించారు. పట్టణంలోని శ్రీఆంజనేయస్వామి ఆలయం వద్ద నుండి మన ఊరు మన గుడి ప్రతినిధుల ఆధ్వర్యంలో హనుమాన్ శోభాయాత్ర అత్యంత వైభవంగా జరిగింది. ఆలయం వద్ద నుండి బయలుదేరిన హనుమాన్ శోభాయాత్ర పాతబస్టాండ్, కొత్తబస్టాండ్ మీదుగా హనుమాన్ నగర్, సంజీవనగర్, దుర్గాపేట, బోయ పేటల మీదుగా తిరిగి ఆలయానికి చేరుకుంది, ఈశోభాయాత్రలో చిగ్‌బల్లాపూర్‌కు చెందిన భజరంగి కళాకారుల బృందం షూట్ హనుమాన్ వేషధారణలో అలరించింది. ఆలాగే మహిళలు హనుమాన్ శ్రీరామ జానపద గేయాలు, డిజేకనుగుణంగా కోలాటం వేస్తు చూపరులకు శోభాయాత్రను కనువిందు చేశారు. పలువురు ధార్మిక సంఘాల ప్రతినిధులు, యువకులు, మహిళలు పాల్గొని జై హనుమాన్, జై శ్రీరాం అంటూ నినాదాలు చేస్తు అధ్యాత్మిక చింతనలో శోభాయాత్రలో పాల్గొన్నారు. వ్యాపారులు స్వచ్ఛదంగా వ్యాపార కార్యకలాపాలను నిలిపివేసి శోభాయాత్రలో పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సిఐ వెంకటేశ్వర్‌రావు ఆధ్వర్యంలో ఎస్‌ఐలు రమేష్‌బాబు, తిరుపాలు, పోలీస్ సిబ్బంది బందోబస్తు నిర్వహించారు.

## కూటమి నేతల చిత్రపటాలకు పాలాభిషేకం

**వెలుగోడు, మే 22,ప్రభాతవార్త:**



రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం రేషన్‌షాపుల ద్వారా రేషన్ పంపిణికి పూనుకోవడం శుభశూచకనం వెలుగోడు మండల రేషన్ డీలర్స్ అసోసియేషన్ అబ్దుల్ ఖుద్దూష్ అన్నారు గురవారం స్థానిక తహశీల్దార్‌కారా ్యలయం వద్ద మండల రేషన్ డీలర్లు కూటమి ప్రభుత్వ నాయకులు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మంత్రులు నాదేళ్ల మనోహార్ పవన్‌కళ్యాణ్, నారా లోకేష్, శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు. ఈసందర్భంగా రేషన్ డీలర్ ్స అసోసియేషన్ నంద్యాల జిల్లా అద్యక్షులు హరిప్రసాద్‌రెడ్డి, మండల గౌరవ అధ్య క్షులు అబ్దుల్‌రఫీ, ప్రధాన కార్యదర్శి రెడ్డిగారి పరమేశ్వర్‌రెడ్డిలు మాట్లాడుతూ రేషన్ డీలర్ల చీకటి బ్రతుకులను వెలుగులోకి తెచ్చిన కూటమిప్రభుత్వ నేతలకు తమ పాదాభివందనాలు అన్నారు. ప్రభుత్వ నిబంధనలకు లోబడి ప్రజలకు సేవలు అందిస్తామన్నారు. ఈకార్యక్రమంలో వెంకటరమణ,మద్దయ్య, పీటర్, వెంకట ప్రవీణ, ఉశేన్, నాగలక్ష్మిబాయి, మాబుఖాన్, డీలర్లు పాల్గొన్నారు.

## ఫిర్యాదుల పరిష్కారంలో జాప్యంచేయవద్దు

**కర్నూలు మున్సిపల్, మే 22, ప్రభాతవార్త:**



ప్రజల నుండి వచ్చే ఫిర్యాదుల పరిష్కారంలో జాప్యం చేయవద్దని నగరపాలక సంస్థ మేనేజర్ ఎన్ చిన్నరాముడు సిబ్బందికి సూచించారు. గురువారం ఆయన నగరపాలక కార్యాలయంలోని ప్రజా ఫిర్యాదుల స్వీకరణ విభాగాన్ని అకస్మిక తనిఖీ చేశారు. సంబంధిత విభాగ అధికారి అందుబాటులో లేకపోవడం, దస్త్రాలు సక్రమంగా లేకపోవడంపై మేనేజర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈసందర ్భంగా మేనేజర్‌మాట్లాడుతూ నగరంలో నగరపాలకకు సంబంధించి ఎనో ్న సమస్యలు ప్రజా ఫిర్యాదుల స్వీకరణ విభాగానికి వస్తాయని ఇక్కడ పనిచేసే సిబ్బంది ఏమాత్రం అజాగ్రత్తగా ఉండరాదన్నారు. వచ్చిన విన్నపాలను తక్షణమే సంబంధిత అధికారులకు పంపి ఎప్పటికప్పుడు సమస్య పరిష్కారస్థితిని కనుగొని ఫిర్యాదుదారుడికి తెలియజేయాలని సూచించారు. నగర ప్రజలు తమ కాలనీల్లో చిన్నపాటి సమస్య పరిష్కారం కోసం హెల్ప్‌లైన్ నంబర్ 7422992299కు కాల్ లేదా వాట్సాప్ ద్వారా ఫిర్యాదు చేయవచ్చని అలాగే పురమిత్ర యాప్‌లో సైతం ప్రజలు తమ సమస్యలు తెలపవచ ్చని మేనేజర్ పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో సరస్వతి, నాగమణి, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎండియు వ్యవస్థపై రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలి

**–సిపిఎం నాయకులు నారాయణస్వామి**

**ఆలూరు రూరల్, మే 22, ప్రభాతవార్త:**




నిత్యావసర సరుకుల పంపిణీలో ఎండియు వ్యవస్థను రద్దుచేయాలనే నిర్ణయాని ్న ప్రభుత్వం వెనక్కుతీసుకోవాలని ఆలూరు తాలుకా సిపిఎం నాయకులు నారాయణస్వామి డిమాండు చేశారు. ఆయన గురువారం స్థానిక సిపిఎం కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో మాట్లాడుతూ ఎండియు, రేషన్ దుకాణాలురెండు కొనసాగిస్తే బాగుంటుందని సలహా ఇచ్చారు. ఏవైనా సమస్యలు ఉంటే పరిష్కరించి ఎండియు వ్యవస్థను పటిష్టం చేయాలన్నారు. ప్రజల ఇంటివద్దనే నిత్యావసర సరుకులు అందించడం ప్రజలకు ఎంతో సౌలభ్యంగా ఉండేదని ఎండియు వ్యవస్థను రద్దు చేయడం వల్ల ప్రజలు సరుకులకు రేషన్ దుకాణాల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి ఏర్పడుతుందన్నారు. వాహనాల ద్వారా బియ్యం అక్రమరవాణా సాకు చూపి రేషన్‌షాపుల వద్దకు వెళ్లి పొందాలనడం సబబు కాదన్నారు. అక్రమరవాణా చేసేవారిపై కఠినచర్యలు తీసుకోవాలని, ఎండియు వ్యవస్థను పూర్తిగా రద్దుచేయడం ప్రజలను ఇబ్బంది పెట్టడమేనన్నారు. సన్నబియ్య ం సరఫరా చేసినట్లయితే అక్రమరవాణా ప్రసక్తి ఉండదన్నారు. రేషన్‌డీలర్లకు అనుకూలంగా కిరాణా దుకాణాలుగా మారుస్తామని,కేంద్రం అందించే మన ఉత్పత్తులు తక్కువ ధరకు అందించేందుకు కేంద్రం అనుమతి ఇచ్చిందని చెబుతున్నారన్నారు. అయితే కేంద్రం దుకాణం ద్వారా అందించే ఉత్పత్తులు ఏమిటన్నది స్పష్టత లేదన్నారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు చెప్పినట్లుగా బియ్యంతో పాటు చింతపండు, నూనె, కందిపప్పును రేషన్ దుకాణాల ద్వారా సరఫరా చేయాలని ఆయన డిమాండు చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు కృష్ణ, విఠల్, నాగరాజు,తదిఇతరులు పాల్గొన్నారు.

## రేషన్ డీలర్ల ద్వారానే బియ్యం, సరుకులు పంపిణి

**–ముఖ్యమం త్రి చిత్రపటానికి పాలాభిషేకంచేసిన డీలర్ల**

**పాములపాడు (రూరల్), మే 22,ప్రభాతవార్త:**

ప్రభుత్వం మళ్లి చౌకదుకాణాల ద్వారానే సరుకులు పంపిణి చేయాలన్న ప్రభుత్వ నిర్ణయంపై డీలర్లు హర్షం వ్యక్తం చేశారు. రేషన్ డీలర్ల అసోసియేషన్ ఆధ్వర్యలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ ్యమంత్రి పవన్ కళ్యాన్, మంత్రి నాదేండ్ల మనోహర్‌ల చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. గత ప్రభుత ్వంలో ఉన్న ఎండియు వ్యవస్థను రద్దుచేసి డీలర్లకు యధాస్థానం కల్పించడంపై వారు ముఖ ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం తహశీలా ్దర్ సుభద్రమ్మను మర్యాదపూర్వకంగా కలిసి మిఠాయిలు పంచారు. ఈకార్యక్రమంలో డీలర్స్ అసోసియేషన్‌ప్రసిడెంట్ నాగభూషన్‌రావు, డీలర్లు ఉశేన్, గోపాల్‌రెడ్డి,శేఖర్, సునీల్ పాల్గొన్నారు.

# అమ్మో..నిమ్మ..!

- మండుతున్న నిమ్మపండు ధరలు..
- కాయ ధర..ఒక్కటి పది పూర..
- చల్లదనం ప్రారంభమైనా మండుతున్న ధరలు..
- రోజు రోజుకు పెరుగుతున్న డిమాండ్..
- సామాన్యుడి శీతల పానీయాల్లో నిమ్మరసమే ప్రధానం..
- బిర్యానీలు, నాన్‌వెజ్, కర్రీస్‌లోనూ వాడుతున్న నిమ్మకాయ..



**కోసిగి, మే 22, ప్రభాతవార్త**

"నిమ్మపండు.. ఆరోగ్యం మెండు అనే సూక్తి..నిమ్మపండు ధరలు మండు అన్నట్లుగా మారింది.. శరీరానికి 'సి' విటమిన్ ఇచ్చి రోగనిరోధక శక్తి పెంచే పులుసు నిమ్మ ఇప్పటి వరకు సామాన్యుడికి అందుబాటులో ఉండే ఔషద గుణం కలిగిన పండుగా ఉండేది.. ఇప్పుడది సామాన్యులకే కాదు ఎగువ మధ్య తరగతి వారికి కూడా అందుబాటులోకి రానట్లు కాయ సైజును బట్టి మార్కెట్‌లో రూ.10 నుంచి రూ.12 వరకు పలుకుతూ నిమ్మ ఏకంగా రూ. పదిలకు ఒక్కటిగా మారింది. ఎండలు బాగా ముదరడంతో శీతల పానీయాల్లో, చక్కెర నీళ్లలో నిమ్మరసం, నన్నారి షరబత్‌లలో నిమ్మరసం, మజ్జిగలో నిమ్మరసం, తేనీరు లాంటి పానీయాల్లో ఎక్కువగా నిమ్మ పులుసు వాడుతుంటారు.. వీటితో పాటు సీజన్‌తో పనిలేకుండా సలాడ్స్ లోన, బిర్యానీలోనూ, నాన్‌వెజ్ స్పైస్ కర్రీస్‌లోనూ నిమ్మకాయ దబ్బలు పిండుకుని తినే సంస్కృతి కూడా బాగా పెరిగింది.. ఇలా నిమ్మ రసానికి డిమాండ్ ఉండటం వేసవిలో మరింతగా నిమ్మకాయల అవసరం ఏర్పడటంతో పెరుగుతున్న ఎండలతో పాటు నిమ్మ ధరలు పది కొక్కటి లేదా రూ.12లు పలుకుతుండడంతో నిమ్మ సామాన్యులకు అందని ద్రాక్షపండులా మారింది".. పులుసు నిమ్మకు ప్రతి వేసవిలోను ధర పెరుగుతుంది.. కాకపోతే శీత కాలంలో ఉండే ధర కంటే ఒక్కింతనో రెండింతలో పెరగడం చూస్తూ వచ్చాం..కానీ ఈ ఏడాది నాలుగు నుండి ఐదింతలు పెరిగాయి.. ఆదోని జాన్సీ రాణి హోల్‌సేల్ మార్కెట్‌లో అయితే ఒక్కొ కాయ ధర రూ.పది నుంచి 12 రూపాయలకు నాణ్యతను బట్టి విక్రయిస్తున్నారు.. ఇవి కూడా అంతంత మాత్రం నాణ్యతగానే ఉంటున్నాయి.. రైతులు పండించిన తోటల వద్ద నుంచి నిమ్మకాయలు తెచ్చిన తర్వాత వాటిని గ్రేడింగ్ చేస్తారు.. నాణ్యమైనవి ఏక్కువ శాతం ఇతర ప్రాంతాలకు ఎగుమతి చేస్తారు..ముఖ్యంగా జిల్లాలో పంట తగ్గడం ఇతర ప్రాంతాలకు రవాణా కూడా బాగా డిమాండ్ ఉండటంతో నిమ్మకాయలకు ఈ స్థాయిలో ధర పెరిగింది.. తోట వద్దే ప్రస్తుతం 800 కాయలను రూ.4 వేల నుండి నాలుగున్నర వేలతో వ్యాపారులు కొంటున్నారంటే అక్కడే రూ.6లు కాయ పలుకుతోంది.. వీటికి రవాణా ఖర్చులు, రెండు మూడు దశలలో లాభాలు కలుపుకుంటే కాయ సైజును బట్టి రూ.10 ధర పలకడం జరుగుతోంది..గతంలో ఎప్పుడు ఈ స్థాయిలో నిమ్మకు ధరలేదు.. ఒక డజను కాయలు కొనాలంటే రూ.100ల నుంచి రూ.120 వరకు పలికే పరిస్థితి ఏర్పడింది.. అంటే సమానంగా ఆపిల్ పండ్ల రేటు పలుకుందని చెప్పవచ్చు.. వేసవి రోజు రోజుకు ముదురుతుండడంతో ప్రతి ఇంటిలో నాలుగైదు కాయలైన పెట్టుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది.. సామాన్య, మధ్య తరగతి వర్గాల వారు టెంకాయపాలు, ఖరీదైన శీతలపానీయాలు తాగలేక పోయినా కాస్త చక్కెర నీళ్లలోకి నిమ్మకాయను పిండుకుని లేదా మజ్జిగలో కొంచెం నిమ్మరసం వేసుకుని సేవించాలనుకుంటారు.. అంతేకాక ఎండలో తిరిగి వచ్చినా. నీరసంగా ఉన్నా ఉప్పు, నిమ్మరసం, చక్కెర కలుపుకుని త్రాగితే ఓఆర్ఎస్‌లాగా పనిచేస్తుందని వైద్యులు తెలుపుతున్నారు.. ఇలాంటి ఉపయోగాలున్న నిమ్మకాయను కూడా సగటు మనిషి కొనే పరిస్థితి లేకుండా పోయింది..చివరికి సాధువులు మంత్రించేందుకు కూడా నిమ్మకాయ దొరకడం లేదంటే అతిశయోక్తి కాదు..

**వర్షాలతోనే తగ్గిన దిగుబడి:**

నిమ్మకాయల దిగుబడి దాదాపు 60 శాతానికి తగ్గడానికి ప్రధాన కారణం గత ఏడాది కురిసిన అధిక వర్షాలేనని ఉద్యానవన శాఖాధికారులు, రైతులు చెబుతున్నారు.. ఎక్కువ భూమిలో వేర్లు తగ్గడం వల్ల కొన్ని వేర్లు కుళ్లిపోవడం, వేరుపురుగు ఆశించడం లాంటి కారణాలతో కూడా దిగుబడి తగ్గినట్లు చెబుతున్నారు.. గతంలో బాగా దిగుబడి వచ్చినా పరిస్థితులలో రవాణా సరిగా లేక కొనేవారు లేక చెట్లమీదనే కాయలు వదిలేసి రైతులు తీవ్రంగా నష్టపోయారు.. ఈ ఏడాది అనూహ్యంగా ధర పెరిగినా కాపు లేకపోవడంతో రైతుకు కూడా కాసుల వర్షాలు అనుకున్నంతగా కురవలేదు.. ముందులాగా కాపు వచ్చి ఉంటే నిమ్మరైతు జిల్లాలో పెద్ద రాజు అయ్యేవాడు.. ఇప్పుడు అత్యంత మాత్రంగా కాపు వచ్చినా రైతుల్లో కొంత సంతృప్తి వ్యకం అవుతోంది.. కాకపోతే ప్రతి ఏటా వేసవి తాపం తీర్చి మనిషి శరీరంలో రోగ నిరోధక శక్తి పెంచే ఆరోగ్యకరమైన నిమ్మపండు ఈ సారి సమాన్యులకు అందని ద్రాక్షపండే అయ్యిందని చెప్పవచ్చు..

# కందహాల్ మురళి కృష్ణను పరామర్శించిన టిడిపి నేత రామకృష్ణారెడ్డి



**పెద్దకడబూరు మే 22 ప్రభాతవార్త:** మండల పరిధిలో కంబదహాల్ గ్రామానికి చెందిన టిడిపి యువ నాయకులు మురళీకృష్ణ కాలుకు గాయమై ఆపరేషన్ చేయించుకున్నారు సమాచారం తెలుసుకున్న మంత్రాలయం టిడిపి ఇన్చార్జి సోదరుడు టిడిపి నేత రామకృష్ణారెడ్డి గురువారం కంబదహాలు గ్రామములో మురళి కృష్ణ నాయుడు ఇంటికి వెళ్లి పరామర్శించారు ఆపరేషన్ సంబంధించి పలు విషయాలను అడిగి తెలుసుకున్నారు మెరుగైన వైద్యం చేయించుకోవాలని ఇందుకు తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామన్నారు త్వరగా కోలుకొని పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో టిడిపి కార్యకర్తలు మధు రామాంజని రవి తదితరులు పాల్గొన్నారు

# మినీ మహానాడులో నాకు అవమానం జరిగింది

**- పత్తికొండ నియోజకవర్గ రైతుసంఘం పదవికి రాజీనామా చేస్తున్నాను..**

**వెల్దుర్తి, మే22, ప్రభాతవార్త**

వెల్దుర్తి పట్టణంలోని తెదేపా కార్యాలయంలో ఈనెల21న జరిగిన మినీ మహానాడు కార్యక్రమంలో తనకు అవమానం జరిగిందని గుంటపల్లి తెదేపా నాయకులు ఈదుల వెంకటరాముడు అన్నారు. ఈ సందర్భంగా గురువారం ఆయన కర్నూలు జిల్లా తెదేపా అధ్యక్షులు తిక్కారెడ్డికి తాను పత్తికొండ నియోజకవర్గ రైతుసంఘం అధ్యక్షుడు పదవికి తాను రాజీనామా చేస్తున్నట్లు రాసిన లేఖను పాత్రికేయులకు గురువారం పంపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తనకు మినీ మహానాడు స్టేజిపైకి పిలవక పోవడం బాధ కలిగిందన్నారు. పార్టీ అభివృద్ధికి పదవులు ఆశించకుండా కష్టపడి పనిచేశామన్నారు. తాను పారీ ్టకై మండలంలోని సీనియర్ తెదేపా నాయకునిగా, గ్రామంలో నాయకునిగా పనిచేస్తానన్నారు.

# వైభవంగా హనుమాన్ జయంతి వేడుకలు

**కొత్తపల్లె, మే 22, ప్రభాతవార్త:** మండల కేంద్రం కొత్తపల్లి ఆంజనేయస్వామి ఆలయాల్లో గురువారం హనుమాన్‌జయంతి వేడుకలు వైభవంగా నిర్వహించారు. ముందుగా ఆంజనేయస్వామి విగ్రహానికి జలాభిషేకం నిర్వహించి సింధూర ఆకుపూజలు నిర్వ హించారు. భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి ఆంజనేయస్వామిని దర్శించుకొని కాయ కర్పూరాలు సమర్పించి మొక్కులు తీర్చు కున్నారు.

# యోగాంధ్రకు అందరు సహకరించాలి

**గోనెగండ్ల, మే, 22, ప్రభాతవార్త**

ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన యోగాంధ్ర కార్యక్రమాన్ని విజయవంతం చేయాల్సిన భాధ్యత అందరిపై ఉందని ఎంపీడీవో మణిమంజరి, ఈవోఆర్‌డీ అనంతశయన అన్నారు. గురువారం మండల కేంద్రమైన గోనెగండ్లలోని ఎంపీడీవో సమావేశభవనం నందు మండల స్థాయి అధికారలతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం మే 21నుంచి జూన్ 1వరకు యోగాం ధ్ర గా గుర్తించిందని అందుకు గాను ప్రతి గ్రామంలో యోగా కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు. అందుకు ఆయా గ్రామాల అధికారులు తమ వంతు కృషి చేయాలన్నారు. త్వరలో ప్రతి మండలం నుంచి ఇద్దరి ఉద్యోగులను ఎంపిక చేసి వారికి యోగా గురించి ట్రైనింగ్ ఇస్తారని వారు మండలాలో ప్రతి గ్రామం నుంచి ఇద్దరిని ఎంపిక చేసి వారికి యోగా గురించి ట్రైనింగ్ ఇస్తారని వారు గ్రామంలోని ప్రజాలచే యోగా కార్యక్రమం నిర్వహించాలని, యోగా ద్వార జరిగే లాభాలు వివరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంతా జూన్ 12 లోపు పూర్తి చేయాలన్నారు. చివరిలో మంత్రాలయం 15వేలు మందిలో యోగా కార్యక్రమం నిర్వహిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమం ఎపీవో మహమ్మద్‌భాషా, ఏపీఎం ఇతర అధికారులు పాల్గొన్నారు.

# దత్తాత్రేయస్వామివారికి విశేష పూజలు

**శ్రీశైలంప్రాజెక్టు, మే22, ప్రభాతవార్త**

లోక కల్యాణం కోసం దేవస్థానం గురువారంనాడు ఆలయప్రాంగణంలోని త్రిఫలవృక్షం క్రింద నెలకొని ఉన్న శ్రీదత్తాత్రేయస్వామివారికి విశేష పజలను నిర్వహించింది. ప్రతి గురువారం దేవస్థాన సేవగా(సర్కారీ సేవగా)ఈ కైంకర్యం జరిపించ బడుతోంది. ఈ పూజకార్యక్రమం నిర్విఘ్నంగా జరిగేందుకు ముందుగా మహాగణపతిపూజను జరిపించబడింది. ఆ తరువాత దత్తాత్రేయ స్వామివారికి పంచామృథృాభిషేకం, విశేషపూజలు నిర్వహించ బడ్డాయి. లోకద్ధరణకోసమై బ్రహ్మ, విష్ణు, మహేశ్వరులు ఒకే స్వరూపములో దత్తా త్రేయునిగా అవతరించారు. అందుకే త్రిమూర్తి స్వరూపునిగా దత్తాత్రేయుడు ప్రసిద్ధుడు. ఆలయ ప్రాంగణంలోని త్రిఫలవృక్షం క్రింద దత్తాత్రేయులవారు తపస్సు చేశారని ప్రతితీ. అందుకే ఈ వృక్షాన్ని దత్తాత్రేయ వృక్షమని పేరు. కాగా దత్తాత్రేయస్వామివారు కలియుగంలో గోదావరితీరాన పిఠాపురంలో శ్రీపాదవల్లభునిగా జన్మించారు. వీరు ఒకసారి శ్రీశైలక్షేత్రంలోనే చాతుర్మాస్య వ్రతాన్ని ఆచరించినట్లుగా గురుచరిత్రలో చెప్పబడింది.

# భూయజమానులు కౌలురైతులకు సహకరించాలి



**చాగలమర్రి, మే 22, ప్రభాతవార్త**

భూయజమానులు పొలం కౌలుకు ఇచ్చిన రైతులకు సహకరించాలని, లేకుంటే కౌలుకు తీసుకున్న రైతులు నష్టపోవాల్సి వస్తుందని మండల వ్యవసాయాధికారి రంగనేతాజీ పేర్కొన్నారు. గురువారం చాగలమర్రి మండలంలోని నేలంపాడు, పెద్దబోధనం గ్రామాల్లో కౌలురైతులకు పంటసాగు హక్కు పత్రాల గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి రంగనేతాజీ మాట్లాడుతూ ప్రభుత్వం కౌలు రైతులకు కూడ పట్టాదారురైతుల తరహాలో పంటలకు సంబంధించిన పథకాలు వర్తించాలని పంటసాగుహక్కుపత్రాలు ప్రవేశపెట్టిందన్నారు. కౌలురైతులు ఈ కౌలుకార్డుల పొందడం ద్వారా అన్నదాతసుఖీభవ, పిఎం కిసాన్, పంటలబీమా, పంటరుణం పొందేఅవకాశముంటుందని, ఒక వేళ ప్రకృతి వైపరీత్యాలు సంభవించి పంట దెబ్బతిన్నప్పుడు పంటనష్టపరిహారం వంటి వాటి కొరకు కౌలు కార్డులు పొందడం అనివార్యమన్నారు. కౌలుకార్డులు పొందుటకు రైతులు గ్రామ విఆర్ఓను సంప్రదించి భూయజమాని ఆధార్, పొలం పాసుపుస్తకం, కౌలురైతు ఆధార్ జిరాక్సు కాఫీలు జతపరచి దరఖాస్తు చేసుకోవచ్చునన్నారు. కౌలుకార్డుల కాలపరిమితి గరిష్టంగా 11నెలలు మాత్రమే కనుక కౌలురైతులు సంబంధిత భూయజమానులకు ఎటువంటి అపోహలు, సందేహాలు లేకుండ సులభం కౌలు పంట సాగుహక్కు పత్రాలు పొందవవచ్చునని రంగనేతాజీ తెలిపారు.

# కొలిమిగుండ్లలో హనుమాన్ జయంతి సందర్బంగా బైక్ ర్యాలీ



**కొలిమిగుడ్ల, మే 22, ప్రభాతవార్త:** కొలిమిగుండ్ల మండల పరిధిలోని మీర్జాపురం గ్రామంలో హనుమాన్ జయంతి సందర ్భంగా దేవాయంలో పూజలు నిర్వహించి అనంతరం మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అదేవిధంగా కొలిమిగుండ్ల మండల కేంద్రంలో విశ్వహిందూ పరిషత్ ఆద ్వర్యంలో మండల కేంద్రంలో అయ్యప్పస్వామి గుడి బైక్ ర్యాలీతో బయలుదేరి జై హనుమాన్ నినాదంతో జమ్ములమడుగు క్రాసింగ్ ఆర్టీసి బస్టాండ్ మీదుగా పోలీస్‌స్టేషన్ దగ్గర నుండి మీర్జాపురం గ్రామం దగ్గర ఉన్న ఆంజనేయస్వామి దేవాలయం వరకు బైక్ ర్యాలీ ఘనంగా నిర్వహించారు. హిందువుల సిద్దాంతం వెనకబడుతున్న సందర ్భంలో హనుమాన్ జయంతి హిందూ సిద్దాంతాన్ని పెంపొందించాలన్న ఉద్దేశ్యంతో ఈకార ్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు విశ్వహిందూ పరిషత్ సభ్యులు తెలిపారు.


**MISSING ORIGINAL DOCUMENTS**

ఈ బహిరంగ ప్రకటన ద్వార తెలియజేయడం ఏమనగా,.....05.05.2025వ తేదిన అవుకు గ్రామము మరియు మండలంలో నివాసం వుండు నా క్లయింట్ అయిన మడతల సుమన, భర్త. రాజారెడ్డి గారు అవుకు బస్టాండ్ ఏరియా నందు తన ఆస్తికి సంబంధించిన లింకు దస్తవేజు నెం.లు. 853/2007 Dt.10.04.2007, and నెం.1872/1997 Dt.26.03.1997 గల ఒరిజినల్ డాక్యుమెంట్లు పోగొట్టుకున్నారు. కావున ఈ ఒరిజినల్ డాక్యుమెంట్లు ఎవరికైన దొరికిన యెడల ఈ క్రింద కనబరచిన నెంబరు కు తెలియజేయవలసినదిగా కోరుచున్నాను.

ఇట్లు

Nandyal
Date: 23.05.2025

P. రమేష్ కుమార్, అడ్వకేట్,
Cell No.9849148535.


# పుడమి పులకరించింది..పొలం పలకరించింది..!

**(మొదటి పేజీ తరువాయి ) :** భూములు కావటంతో ప్రధాన సమస్యగా ఉంది, సరైన పంట విత్తనాలు చిన్న, సన్నకారు రైతులకు అందుబాటులో లేకపోవటం రుతువుకు తగిన సాగు పద్దతుల్ని రైతులు సకాలంలో అచరించకపోవటం ప్రధాన సమస్యగా మారింది. పంటలపై వచ్చే పురుగుల, తెగుళ్లపై సరైన నిఘా, శ్రద్ద లేకపోవడం వల్ల ఏటా పంటల దిగుబడి భారీగా తగ్గుతోంది. వ్యవసాయ రసాయనాల్ని ఎరువులు, పురుగు, తెగులు, కలుపు మందులు అధికంగా వాడటం వల్ల ఇబ్బందులు ఎదురవుతున్నాయి..

**సాంకేతికత అవసరం:** రైతుల అవసరాలను గుర్తించి నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని, రైతుల సేవల్ని అందుబాటులో ఉంచాలి. ప్రభుత్వ పరంగా ప్రస్తుతం సామాజిక ఆర్థిక మార్పుల్ని గుర్తించి కౌలు రైతులకు భద్రత ఇచ్చే విధానాల్ని అమలు చేయాలి. ప్రకృతి పరంగా వచ్చే ఒడుదుడుకులను రైతులు తట్టుకునే విధంగా సిద్ధం చేయాలి. సారవంతమైన వ్యవసాయ అనుకూలమైన భూముల్ని వ్యవసాయేతర ప్రయోజనాలకు మార్చకుండా చూడాలి. సుస్థిరతకు, ఆహార భద్రతకు కీలకమైన కుటుంబ వ్యవసాయాన్ని రక్షించాలి..

**పెట్టుబడికి అవస్థలు..** రైతుకు ఇబ్బందులుపొలం దున్నకం మొదలుకొని పంట చేతికొచ్చే వరకు రైతులకు పెట్టుబడి సమస్య వెంటాడుతోనే ఉంది. అయితే రాష్ట్రప్రభుత్వం ఎని ్నకల ముందు వేసిన రైతుల ఇన్‌ఫుట్ సబ్సీడి ఎని ్నకల అనంతరం రైతుల ఖాతాల్లోకి జమ అవుతుండడంతో కాస్తా ఉపశమనం కలుగుతోంది.. అయితే ఎకరా పంట సాగుకు రూ.20వేల నుండి రూ.50వేల వరకు ఖర్చు అవుతుందని రైతులు తెలుపుతున్నారు. ఖరీఫ్ సీజన్‌లో రైతులందరికీ రుణాలు దక్కకపోవడంతో వడ్డీలకు తెచ్చి మరీ పెట్టుబడులు పెడుతున్నారు. ఐదేళ్లగా ఇలాగే వడ్డీలకు తెచ్చి పెట్టుబడులు పెడుతున్నా వరుణుడు కరుణించక పోవడంతో మెట్ట రైతులు తీవ్రంగా దెబ్బతింటున్నారు. కొందరు వ్యవసాయం వదులుకుని పొట్ట చేతపట్టుకుని వలస బాట పట్టగా, మరికొందరు మాగాణి భూములను బీళ్లగా వదిలేసి ఆకాశం వైపు చూస్తున్నారు..కాగా ప్రస్తుత కూటమి ప్రభుత్వంలో టీడీపీ నేత చంద్రబాబునాయుడు రైతులకు రైతు భరోసా నిధులురైతుల ఖాతాలో వేస్తానని చెప్పడంతో రైతులకు అది కాస్తా ఉపశమనంగా మారిందని చెప్పవచ్చు..దీంతో సాగు పనులకు సిద్దమవుతునా ్నరు..

సాగుకు విత్తన భయం:-

ఖరీఫ్ మొదలైందంటే చాలు రైతులకు విత్తన భయం పట్టుకుంటుంది... సరిపడ్డా విత్తనాలు సరఫరా చేస్తున్నామని ప్రభుత్వం ప్రకటనలు చేయడమే తప్ప ఏ ఏడాది రైతులకు అవసరమైన విత్తనాలు సరఫరా చేసిన పాపాన పోలేదు.. ఇచ్చే విత్తనాలకు నానా ఇబ్బందులు పడాల్సి వస్తోంది.. దీనికి తోడు బయోమెట్రిక్ విధానంలో విత్తనాలు సరఫరా చేస్తున్నారు. సీజన్ ప్రారంభం అవుతుండడంతో ప్రైవేట్ కంపెనీలు ఇప్పటికే నకిలీ విత్తనాలను భారీగా మార్కెట్‌లోకి వదిలినట్లు తెలుస్తోంది. ప్రభుత్వం సైతం ఇటీవల పలు నకిలీ విత్తనాల కంపెనీలపై దాడులు సైతం ముమ్మరం చేసింది. రైతుల నుంచి తక్కువ ధరకు కొనుగోలు చేసిన కంపెనీలు ప్రస్తుతం రైతులకు ఎక్కువ ధరలకు విక్రయిస్తున్నాయనే ఆరోపణలున్నాయి..ఈ ఏడాది అధికంగా పత్తి, మొక్కజొన్న, పొద్దుతిరుగుడు, వేరుశనగ, కంది, ఉల్లి, పంటల సాగుకు రైతులు సన్నద్ధమవుతున్నారు..ఏది ఏమైనా వరుణిడి కరుణ రైతులపై లేకుంటే మనిషికి జీవన విధానం భారంగా మారుతుందని చెప్పవచ్చు..

# శ్రీశైలంలో పారిశుధ్య స్వచ్ఛసేవా కార్యక్రమం



**శ్రీశైలంప్రాజెక్టు, మే22, ప్రభాతవార్త**

శ్రీశైలక్షేత్రంలో పారిశుధ్య కార్యక్రమానికై క్షేత్రపరిదిని 6జోన్లు మరియు 11 సెక్టార్లుగా, 66 ప్రదేశాలుగా విభజన చేసి గురువారంనాడు పారిశుధ్య స్వచ్ఛసేవా కార్యక్రమంను నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని క్షేత్రంలోని పలు ప్రధాన రహదారులు, ఆరుబయలు ప్రదేశాలు మొదలన బోట్ల ఈ పారిశుధ్య కార్యక్రమం నిర్వహించబడింది. ఈ పారిశుధ్య కార్యక్రమాన్ని పర్యవేక్షించేందుకుగాను ప్రతి జోన్‌కు కూడా దేవస్థానం యూనిట్ అధికారులను, పర్యవేక్షకులను ప్రత్యేక అధికారులుగా నియమించడం జరిగింది. అదే విధంగా ఆయా జోన్లలో పలువురు సిబ్బందికి ప్రత్యేక విధులు కేటాయించబడ్డాయి. దాదాపు అన్ని విభాగాల సిబ్బంది కూడా ఈ ప్రత్యేక విధులను కేటాయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో దేవాస్థానం పలువురు అధికారులు, సిబ్బంది, శివసేవకులు తదితరులు పాల్గొన్నారు.

# చెత్త నుంచి సంపదను సృష్టించాలి

**గోనెగండ్ల, మే, 22, ప్రభాతవార్త**

స్వచ్ఛఆం ధ్ర, స్వచ్ఛ దివాస్ కింద చెత్త నుంచి సంపదను సృష్టించాలని ఈకార్యక్రమానికి గ్రామంలోని ప్రతి ఒక్కరు తమ వంతు సహాకారం అందించాలని ఆదోని డీఎల్‌పీవో నూర్జహన్, ఎంపీడీవో మణిమంజరి, ఈవోఆర్‌డీ అనంతశయన కోరారు. గురువారం మండల పరిధిలోని పెద్దనేలటూరు గ్రామంలోని చెత ్త సంపద కేం ద్రంను వారు పరిశీలించారు. క్లాస్ మిత్రాలకు సూచనలు, సలహాలు ఇచ్చారు. పెద్దనేలటూరు గ్రామంలో పంచాయతీ సిబ్బంది గ్రామంలో ఇంటింటి వెళ్లి తడి చెత ్త పోడిచెత్తను ప్రతి రోజు సేకరిస్తున్నారా లేదా అని ఆదోని డీఎల్‌పీవో నూర్జహన్ చెత్త సేకరణ సిబ్బందితో అడిగి తెలుపసుకున్నారు. డివిజన్‌లోని అన్ని గ్రామాలలో ఆయా పంచాయతీ కార్యదర్శులు, సర్పంచ్‌లు, పంచాయతీ సిబ్బందితో కలసి ఇంటింటికి వెళ్లి చెత్తను సేకరించాలని సూచించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇండ్ల దగ్గర ఉన్న చెత్తను తీసుకువచ్చి వర్మికంపోస్టు ఎరువును తయారు చేసి అమ్మకాలు జరిపి ఆయా పంచాయతీలకు ఆదాయం తీసుకువచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయా గ్రామ పంచాయతీ కార్యదర్శులను ఆదేశించారు. స్వచ్ఛఆం ధ్ర స్వచ్ఛదివాస్ కింద పనులు ్రపారంభమయ్యాయని తెలిపారు. ఆయా పంచాయతీ పారిశుద్ధ్య కార్మికులు గ్రామాలలోని ఇంటింటి వెళ్లి తడి చెత్త, పొడి చెత్త ను సేకరించాలని ఆరెండిటిని విడిగా చేసి వర్మి కంపోస్టు ఎరువున తయారు చేసి రైతులకు అమ్మకాలు జరపాలని కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.



# రేషన్ డీలర్ల ఆధ్వర్యంలో ముఖ్యమంత్రికి ఉపముఖ్యమంత్రి కి ఎమ్మెల్యేకు పాలాభిషేకం

**: పాత పద్ధతిలోనే రేషన్ సరఫరా చేసేందుకు సహకరించిన పెద్దలకు ప్రత్యేక అభినందనలు**

**: ఆత్మకూరు మండల రేషన్ డీలర్ల అసోసియేషన్ అధ్యక్షులు శివప్రసాదరావు**

**ఆత్మకూరు మే 22 ప్రభాతవా** రాష్ట్రంలో ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఎన్నికల ముందు రేషన్ డీలర్లకు ఇచ్చిన హామీలను నెరవేర్చే విధంగా రాష్ట్ర ప్రభుత్వం గత రెండు రోజుల క్రితం వాహనాల ద్వారా అందించే రేషన్ బియ్యాన్ని మంత్రిత్వ శాఖ ఆమోదం తెలపడంతో రాష్ట్రవ్యాప్తంగా రేషన్ డీలర్ల ఆధ్వర్యంలోని ప్రభుత్వం అందించే సబ్సిడీ నిత్యవసర సరుకులు అమలు చేయాలని ఉత్తర్వులు జారీ చేయడంతో గురువారం శ్రీశైలం నియోజకవర్గం ఆత్మకూరు పట్టణంలో తాసిల్దార్ కార్యాలయం ముందు ఆత్మకూరు మండలం రేషన్ డీలర్ల అసోసియేషన్ అధ్యక్షులు శివ ప్రసాద్ రావు ఆధ్వర్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి చిత్రపటాలకు డీలర్లు అందరూ పాలాభిషేకం చేశారు ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో రేషన్ డీలర్ల అసోసియేషన్ అధ్యక్షుడు శివ ప్రసాదరావు మాట్లాడుతూ... రేషన్ డీలర్లకు ఎన్నికల ముందు ఇచ్చిన మాటను నెరవేర్చి వాహనాల ద్వారా అందించే బియ్యాన్ని రద్దు చేయడం మంచి శుభ పరిణామం అని కొనియాడారు పాత పద్ధతిలోనే యధావిధిగా రేషన్ కార్డు కలిగిన ప్రతి లబ్ధిదారునికి రేషన్ దుకాణాల నుంచి సబ్సిడీ బియ్యం అందించే విధంగా రేషన్ డీలర్లు ముందుంటారని చివరించారు ఈ కార్యక్రమంలో రేషన్ డీలర్లు మంగళూరు వెంకటేశ్వర్లు శ్రీనివాసరెడ్డి చక్రపాణి నూర్ మోదీన్ శేఖర్ మోహన్ రెడ్డి రామచంద్రారెడ్డి శేషు డీలర్లు తదితరులు పాల్గొన్నారు

# మంత్రిని కలిసిన బీజేపీ మండలాధ్యక్షుడు

**- దేవనకొండ మండలంలో నెలకొన్న సమస్యలను మంత్రికి వివరించిన బొల్లెద్దుల కిరణ్‌కుమార్**



**దేవనకొండ, మే22, ప్రభాతవార్త;** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సాంఘిక సంక్షేమశాఖ మంత్రి డోల బాలవీరాంజనేయస్వామిని మినిస్టర్ క్యాంపు కార్యాలయంలో గురువారం బీజేపీ దేవనకొండ మండల బీజేపీ అధ్యక్షుడు బొల్లెద్దుల కిరణ్‌కుమార్ మర్యాదపూర్వకంగా కలిశారు. కర్నూలు జిల్లాలోని దేవనకొండ మండలం అతి పెద్ద మండలమని, సామాజికంగా కానీ, ఆర్థికంగా కానీ చాలా వెనకబడి ఉందన్నారు. దేవనకొండ మండలంలో సరైన విద్య సదుపాయాలు లేక చదువును మధ్యలోనే ఆపేస్తూ వలసలు వెళ్లి కూలీలుగా మారే వారి సంఖ్య ఎక్కువగా ఉందన్నారు. మండలంలో ఎస్సీ, బీసీ, బాలుర బాలికల సంక్షేమ హాస్టళ్లు సొంత భవనాల్లో నిరి ంచి బడుగు, బలహీనవర్గాల విద్యార్థులకు మీ ద్వారా న్యాయం చేయాలని, సీజనల్ హాస్టళ్లను కూడా ఏర్పాటు చేయాలని కోరారు. ఇందుకు మంత్రి సానుకూలంగా స్పందిస్తూ త్వరలోనే సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

# ప్రజలు ఆరోగ్యం పట్ల జాగత్త్రలు పాటించాలి

**- జిల్లా నోడల్ అధికారి డాక్టర్ రఘు**



**దేవనకొండ, మే22, ప్రభాతవార్త;** ప్రజలు ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు పాటించాలని జిల్లా నోడల్ అధికారి డాక్టర్ రఘు సూచించారు. ఈ మేరకు గురువారం మండలంలోని కరిడికొండ గ్రామంలో జరుగుతున్న సంచార చికిత్స కార్యక్రమాన్ని ఆయన తనిఖీ చేశారు. ఫ్లోరోసిస్ వల్ల కలిగే సమస్యల గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. సాధారణంగా ఫ్లోరైడ్ నీటిని తాగడం వల్ల దంతాలు పసుపు, గోధుమ రంగులోకి మారడం, కిడ్నీ సంబంధిత వ్యాధులు, ఎముకలు గుండ్రంగా వంగిపోయి కీళ్ల నొప్పి రావడం, కండరాల బలహీనత పడడం, ప్రేగు గోడలు దెబ్బతిని పోషకాలు, ఖనిజ లవణాలు దెబ్బతింటాయన్నారు. బీడీ, చుట్ట, పాన్, పాన్ మసాల వంటివి ఉపయోగించడం వల్ల ఫ్లోరోసిస్ వస్తుందన్నారు. ప్రజలు మంచి పోషకాహారాన్ని తీసుకోవాలన్నారు. చెడు అలవాట్లకు బానిస కాకూడదని సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్యులు విజయభాస్కర్, ఆరోగ్య విద్యాబోధకురాలు జయలక్ష్మి, ఆరోగ్య కార్యకర్త హేమలత, ఆశా కార్యకర్త, ప్రాజెక్షనిస్ట్ ఖలీల్ పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీశ్రీశ్రీ లక్ష్మీ చెన్నకేశవ ఆంజనేయస్వామి రథోత్సవం

**- భక్తుల జైజై ధ్వనుల మధ్య ముందుకు కదిలిన రథ చక్రాలు**

**దేవనకొండ, మే22, ప్రభాతవార్త;** మండలంలోని పొట్లపాడు గ్రామంలో శ్రీశ్రీశ్రీ లక్ష్మీ చెన్నకేశవ ఆంజనేయస్వామి 16వ వార్షిక రథోత్సవం అత్యంత భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ మహోత్సవాన్ని రథోత్సవ కమిటీ సభ్యులు హనుమంతునాయుడు, క్రాంతినాయుడు, విక్రమ్ నాయుడు ఆధ్వర్యంలో నిర్వహించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారికి పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. ఉదయం స్వామివారికి గణపతిపూజ, నవగ్రహ పూజ, ఆంజనేయస్వామి పూజ, హోమం వంటి ధార్మిక కార్యక్రమాలు చేపట్టారు. అనంతరం భక్తి పారాయణ కార్యక్రమాలు, కోలాటాలు, బభనలు చేపట్టారు. ఈ యేడాది తిరునాళ్ల నిర్వహణకు 30 మంది గ్రామపెద్దల ఆధ్వర్యంలో యువతతో కూడిన కొత్త కమిటీని ఏర్పాటు చేశారు. వారి సహకారంతో రథోత్సవానికి రహదారి ఏర్పాట్లు, శుభ్రత, భద్రత తదితర పనులు సవ్యంగా చేపట్టారు. గ్రామసేవకు యువత ముందుకు రావడం ఎంతో హర్షణీయమన్నారు. భక్తుల జైజై ధ్వనుల మధ్య రథ చక్రాలు ముందుకు కదిలాయి. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు బందోబస్తు నిర్వహించారు.



# యోగాంధ్ర క్యాంపెయిన్ విజయవంతం చేయండి.. విస్తృతంగా అవగాహన కల్పించాలి

**: జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా**

**కర్నూలు, మే 22, ప్రభాతవార్త :** మే 22 నుండి జూన్ 21 వ తేది వరకు జిల్లాలో యోగాంధ్ర కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ నుండి యోగాంధ్ర క్యాంపెయిన్ అంశం పై స్పెషల్ ఆఫీసర్లు, డివిజన్, మండల స్థాయి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మే 22 నుండి జూన్ 21 వ తేది వరకు యోగాంధ్ర కార్యక్రమం పై ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించేలా ప్రతి రోజు యోగా కి సంబంధించిన కార్యక్రమాలు నిర్వహిస్తూ ఉండాలని అధికారులనుఆదేశించారు.రాష్ట్ర ప్రభుత్వం జూన్ 22 వరకు ప్రతి రోజు ఒక జిల్లాలో ఒక థీమ్ తో స్టేట్ ఈవెంట్ యోగా సెషన్ ను నిర్వహించేలా ప్రణాళిక సిద్ధం చేసింద న్నారు.. అందులో భాగంగా జూన్ 17 వ తేదీన కర్నూలు జిల్లాలో 5 వేల మంది పారిశుధ్య కార్మికులతో యోగా కార్యక్రమాలను నిర్వహించాలని ఆదేశాలు జారీ చేశారని, అందుకు తగిన ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ కర్నూలు మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు..అదే విధంగా జూన్ 8వ తేదీన కర్నూలు, ఆదోని, పత్తికొండ డివిజన్ లలోని




3 ప్రదేశాల్లో సీనియర్ సిటిజన్లతో యోగా కార్యక్రమాలను నిర్వహించాలని, అందుకు సంబంధించిన ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ ఆదోని సబ్ కలెక్టర్, కర్నూలు, పత్తికొండ ఆర్డీఓ లను ఆదేశించారు.. అదే విధంగా పర్యాటక ప్రాంతాల్లో యోగా కార్యక్రమాలను నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించిందని, ఇందులో భాగంగా కొండారెడ్డి బురుజు దగ్గర, ఓర్వకల్లు రాక్ గార్డెన్, నగర్ వనం, మంత్రాలయం లలో మే 30, జూన్ 5, జూన్ 12, జూన్ 18వ తేదీలలో ప్రత్యేక యోగా కార్యక్రమాలను నిర్వహించే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదోని సబ్ కలెక్టర్, కర్నూలు ఆర్డీఓ ను, డిఎఫ్ఓ ను, ఓర్వకల్లు ఎంపిడిఓ లను ఆదేశించారు.. దాదాపు 1000 మందితో ఈ కార్యక్రమాలను నిర్వహించాల్సి ఉందని, అందు కోసం సంబంధిత మండలాల ఎంపిడిఓ లతో కో ఆర్డినేట్ చేసుకొని కార్యక్రమాలను నిర్వహించే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రతి గ్రామంలో మే 26 నుండి మే 30 వ తేది వరకు ప్రతి గ్రామంలో వివిధ రకాల యోగా పోటీలు జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు.. పోటీల్లో ప్రజలు పాల్గొనేలా చూడాలన్నారు.. జూన్ 2వ తేదీ నుండి 7 వ తేదీ వరకు మండల స్థాయిలో పోటీలు ఉంటాయన్నారు.. జూన్ 9వ తేదీ నుండి 14 వ తేదీ వరకు జిల్లా స్థాయిలో పోటీలు డీఈఓ, డిఎస్డివో లు నిర్వహిస్తారన్నారు.. ఇక్కడ ప్రతిభ కనబరిచిన ఉత్తమ జట్లు రాష్ట్రస్థాయి పోటీలకు వెళ్తాయన్నారు.. జూన్ 21వ తేదీ అంతర్జాతీయ యోగా దినోత్సవం రోజున ప్రతి కేటగిరీలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి అవార్డులను ఇవ్వడం జరుగుతుందన్నారు..యోగాకి సంబంధించిన రిజిస్ట్రేషన్లు ముమ్మరంగా జరగాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. అన్నారు.. స్వయం సహాయక సంఘాలు , విద్యార్థులు, ఉద్యోగులు, యువకులు, రైతులు అందరూ రిజిస్ట్రేషన్ చేసుకునేలా చూడాలన్నారు.. రిజిస్ట్రేషన్ అయిన వారందరూ జూన్ 21 వ తేదీన యోగాలో పాల్గొనాల్సి ఉంటుందన్నారు..ట్రైనింగ్ లో భాగంగా ప్రతి గ్రామానికి ఒక ట్రైనర్ ఉండాలన్నారు. 500 వరకు గ్రామాలు ఉన్నాయని 500 మంది ట్రైనర్ లను గుర్తించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. మే 24, 25 తేదీలలో మాస్టర్ ట్రైనర్లకి జిల్లాలో శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు.. మే 27 నుండి 31 వరకు మండల స్థాయిలో ట్రైనర్లకు శిక్షణ మే జరుగుతుందన్నారు.. గ్రామ స్థాయిలో శిక్షణ కార్యక్రమాలు జూన్ 3 వ తేది నుండి 18 వ తేది 3 ఫేజ్ లలో జరుగుతాయన్నారు.. శిక్షణ కార్యక్రమాలను డిఈవో, డిఎస్డివోలు నిర్వహిస్తారన్నారు... మండల స్థాయిలో శిక్షణ కార్యక్రమాలను ఎంపిడిఓ, మండల టీం లు నిర్వహిస్తారన్నారు... గ్రామ స్థాయిలో విలేజ్ టీం లు నిర్వహిస్తారన్నారు.. జూన్ 21వ తేది జాతీయ యోగ దినోత్సవం లో ప్రజలు ఎక్కువ మంది పాల్గొనే అవకాశం ఉన్నందున అందుకు అనువైన వేదికను గుర్తించాలన్నారు.కర్నూలు నగరం లో ప్రతి రోజూ యోగా నిర్వహించేందుకు ఒక రోడ్డు ను గుర్తించాలని కలెక్టర్ మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు. ఈ నెల రోజుల పాటు యోగాంధ్ర క్యాంపెయిన్ ను జిల్లాలో విజయవంతంగా నిర్వహించేలా అధికారులు ప్రత్యేక దృష్టిపెట్టాలని కలెక్టర్ ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్స్లో జాయింట్ కలెక్టర్ డా. బి.నవ్య, ఆదోని సబ్ కలెక్టర్ మోర్య భరద్వాజ్, కర్నూలు ఆర్డీవో సందీప్, పత్తికొండ ఆర్డీఓ భరత్, అన్ని మండలాల ఎంపీడీవోలు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు కలిముల హజ్ యాత్రకు ప్రయాణం

**: ప్రత్యేక అభినందనలు తెలిపిన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సలహాదారులు అహ్మద్ షరీఫ్ హజ్**

**: యాత్రకు వెళ్లే మైనార్టీ సోదరులందరికీ మౌలిక సదుపాయాలు కల్పిస్తాం : ఏపీ హజ్ కమిటీ చైర్మన్**

**ఆత్మకూరు మే 22 ప్రభాతవార్త :** పవిత్రమైన హజ్ యాత్రకు శ్రీశైలం నియోజకవర్గం ఆత్మకూరు పురపాలక సంఘం లో టిడిపి పార్టీ నంద్యాల జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు సి. కల్లిముల్ల హజ్ యాత్రకు ప్రయాణం ప్రారంభించారు హజ్ యాత్రకు వెళ్లే ప్రతి ఒక్కరికి రాష్ట్రప్రభుత్వం తరఫున ప్రత్యేక అభినందనలు తెలియజేసి నందుకు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర సలహాదారులు ( మైనార్టీ అఫైర్స్ విభాగం) మాజీ శాసన మండలి స్పీకర్ అహ్మద్ షరీఫ్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హజ్ కమిటీ చైర్మన్ హాసన్ భాషలు తెలంగాణ రాష్ట్రంలోని హజ్ కార్యాలయంలో ప్రత్యేక అభినందనలు తెలియజేశారు ఈ సందర్భంగా నంద్యాల జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు కలుముల మాట్లాడుతూ.. రాష్ట్రంలో మైనార్టీల పవిత్రమైన హజ్ యాత్రకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రత్యేక చొరవ తీసుకోవడం హర్షించదగ్గ విషయమని కొనియాడారు రాష్ట్రవ్యాప్తంగా హజ్ యాత్రకు వెళ్ళే మైనార్టీల సంక్షేమానికి ప్రత్యేక మౌలిక సదుపాయాలు కల్పించి గత టిడిపి ప్రభుత్వంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని కడప జిల్లాలో హజ్ హౌస్ ఏర్పాటుచేసిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కే దక్కిందని అన్నారు జిల్లావ్యాప్తంగా శ్రీశైలం నియోజకవర్గం నుంచి ఆత్మకూరు పట్టణంలో తరచుగా మైనార్టీ సోదరులు హజ్ యాత్రకు వెళ్ళడం జరుగుతుందని గుర్తు చేశారు మీరం దరికి ప్రభుత్వం తరఫున ప్రభుత్వ మౌలిక సదుపాయాలు కల్పించిన ఆంధ్రప్రదేశ్ హజ్ కమిటీ చైర్మన్ హాసన్ భాషకు ప్రభుత్వ సలహా దారులు అహ్మద్ షరీఫ్ కు శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డికి హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు హజ్ యాత్రకు వెళ్లే కలిములకు ఆత్మకూరు ప్రాంతం నుంచి మైనార్టీ యువకులు టిడిపి మైనార్టీ నాయకులు షాబుద్దీన్ ఫయాజ్ ఖాజుద్దీన్ మైనార్టీ సోదరులు తదితరులు పాల్గొన్నారు



## తీగలవంతెన ప్రదేశాన్ని పరిశీలించిన జాతీయ రహదారుల అధికార బృందం



**కొత్తపల్లె, మే 22,ప్రభాతవార్తః** సోమశిల సిద్దేశ్వరం మధ్య క్రిష్ణానదిలో నిర్మించే తీగల వంతెన ప్రదేశాన్ని జాతీయరహదారుల జోనల్ అధికారి చీఫ్ ఇంజనీర్ ఎస్ఈ రాజేంద్రుడు, డిఈ రమేష్, ఇతర అధికార బృందంతో కలిసి పరిశీలించారు. కృష్ణానదిలో నీటిలో నిల్వలు ప్రవాహాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అనంతరం సంగమేశ్వరం గర్భాయాన్ని దర్శించుకొని పూజలు నిర వ్యహించారు.

## నేడు అభివృద్ధి పనులకు మంత్రి శంఖుస్థాపన

**కర్నూలు మున్సిపల్, మే 22,ప్రభాతవార్తః** కరూ న్లు నియోజకవర్గ పరిధిలోని 19 వార్డుల్లో 31 రకాల అభివృద్ధి పనులకు శు క్రవారం రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం,ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ శంకుస్థాపనలు చేయనున్నారని నగరపాలక కమిషనర్ ఎస్ రవీంద్రబాబు గురువారం తెలిపారు. 15వ ఆర్థికసంఘం ఎన్ క్యాంపు, సాధారణ నిధులకు సంబంధించి 1,3, 6, 8, 10, 13, 14, 15, 16, 18, 23, 24, 42, 43, 45, 46, 48,19 వార్డుల్లో అభివృద్ధి పనులకు శంఖుస్థాపనలు చేస్తారని కమిషనర్ పేర్కొన్నారు.

## శ్రీ రాఘవేంద్రస్వామి సన్నిధిలో హెచ్.డి.రేవణ్ణ

**మంత్రాలయం,మే 22,ప్రభాతవార్త:** ప్రసిద్ద పుణ్యక్షేత్రమైన మంత్రాలయం శ్రీ రాఘవేంద్రస్వామి దర్శనార్థమై కర్ణాటక లిజస్లేటివ్ ఆఫ్ అసెంబ్లీ హెచ్.డి.రేవణ్ణ గురువారం మంత్రాలయం విచ్చేశారు.వీరికి శ్రీమఠం అధికారులు సాంప్రదాయబద్ధంగా స్వాగతం పలికారు.శ్రీమఠం ఆనవాయితీ ప్రకారం ముందుగా గ్రామదేవత మంచాలమ్మను దర్శించుకొని మంగళ హారతులిచ్చారు. అనంతరం శ్రీ రాఘవేంద్రస్వామి మూలబృందావనాన్ని దర్శించుకొని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.శ్రీమఠం ప్రాకారంలో తిరుగుతూ మొక్కులు తీర్చుకున్నారు.వీరికి శ్రీమఠం పీఠాధిపతి శ్రీ సుబుదేంద్రతీర్థులు శ్రీ రాఘవేంద్రస్వామి మొమెంటో,ఫల, పుష్ప,మంత్రాక్షితలతో ఆశీర్వదించారు.

## శ్రీశైలంలో ఘనంగా హనుమాన్ జయంతి

**శ్రీశైలంప్రాజెక్టు,మే22,ప్రభాతవార్త**

శ్రీశైలక్షేత్రంలో పాతాళగంగ మార్గలో శ్రీ ప్రసన్నాంజ నేయస్వామివారి ఆలయంలో హనుమాన్జయంతిని పురస్క రించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించబడ్డాయి.లో కల్యాణం కోస ం జరిపిన ఈ విశేష పూజలలో భాగంగా ముందు దేశం శాంతి సౌబాగ్యలతో విలసిల్లాలని,ప్రకృతి వైపరిత్యాలు సంభవించకుండా సకాలంలో తగినంత వర్షాలు కురిసి దేశం పాడిపంటలతో తులతూగాలని,జనులందరికి ఆయురారోగ్యాలు కలిగి,వారికి అకాల మరణాలు కలుగకుండా ఉండాలని,దేశంలో అగ్ని వాహన ప్రమాదాలు మొదలైనవి జరుగకుండా ఉండాలని అర్చకులు సంకల్పాన్ని పఠించారు.తరువాత కార్యక్రమం నిర్విఘ్నంగా జరిగేందుకు మహాగణపతి పూజ జరిపించబడింది.అనంతరం ఆంజనేయస్వామివారికి ఆయా సూక్తాలతో పంచామృతాభిషేకం జలాభిషేకం జరిపించబడ్డాయి.తరువాత స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించి అష్టోత్తరపూజ,నాగవల్లిదళపూజ(ఆకుపూజ)వడమాల సమర్పణ,పుష్పార్చన జరిపించబడింది.కాగా తెలంగాణా రాష్ట్రం,హన్మకొండ జిల్లా,ఆత్మకూరు మండలం,చౌళ్లపల్లి గ్రామానికి చెందిన పలువురు హనుమాన్దీక్ష భక్తులు గురువారంనాడు శ్రీశైలంలో ప్రసన్నాంజనేయ స్వామివారికి ఇరుముడి సమర్పించి దీక్ష విరమణ చేసారు.ఈ కార్యక్రమంలో శ్రీశైలందేవస్థానం కార్యనిర్వహణాధికారి ఎం.శ్రీనివాసరావు,సంబందిత అధికారులు, అర్చకస్వాములు,వేదపండింతులు తదితరులు పాల్గోన్నారు.



# బీసీలకు అండగా టీడీపీ..



**ఘనంగా జిల్లా మహానాడు**

**కర్నూల్ హాస్పిటల్ మే 22 ప్రభాతవార్త:** కర్నూలు జిల్లా సమగ్రాభివృద్ధికి టీడీపీ కృషిచేస్తుందని, జిల్లాలో ఇరిగేషన్ ప్రాజెక్టులు పూర్తికి ప్రభుత్వంపై వత్తిడి తీసుకురావాల్సి ఉందని, బీసీలకు టీడీపీ అండగా ఉందని టీడీపీ నాయకులు అన్నారు. గురువారం కర్నూలు నగర శివారులోని కమ్మసంఘము కళ్యాణ మండపంలో టీడీపీ కర్నూలు పార్లమెంట్ అధ్యక్షులు తిక్కారెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. మహానాడు ప్రాంగణంలో ఏర్పాటు చేసిన టీడీపీ పతాకాన్ని టీడీపీ రాష్ట్ర ప్రధానకార్యదర్శి సోమిశెట్టి వెంకటేశ్వర్లు అవిష్కరించారు, టీడీపీ వ్యవస్థాపకుడు ఎన్టీ రామారావుకు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఇటీవల జముకాశ్మీరులో మృతి చెందిన మృతులకు, వైసీపీ నేతలు చేతిలో మృతి చెందిన టీడీపీ కార్యకర్తలకు ఆత్మశాంతించాలని కోరుతూ రెండు నిముషాలు మౌనం పాటించారు.అనంతరం ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి తిక్కారెడ్డి మాట్లాడుతూ వైసీపీ రాక్షణ పాలకు విసుకు చెందిన ప్రజలు రాష్ట్రంలో టీడీపీని బారీ మెజారిటీతో గెలిపించారన్నారు. కర్నూలు జిల్లాలో కూడా టీడీపీ బారీ విజయం నమోదు చేసుకుందన్నారు. ఉమ్మడి కర్నూలు జిల్లాలో రెండు పార్లమెంట్ సీట్లు విజయం సాధించగా 14 శాసన సభ స్థానాల్లో 12 విజయం సాధించాదున్నారు. కర్నూలుజిల్లాలోని 7 అసెంబ్లీ స్థానాల్లో టీడీపీ నాలుగు బీసీ, ఒకటి రెడ్డి, ఒకటి ఎస్సీ రిజర్వుడుకు పోగా ఒక ఆర్య వైశ్యలకు కేటాయించడం జరిగిందన్నారు. మంత్రాలయం, అలూరు స్వల్ప ఓట్ల తేడాతో ఓటమి పాలైనా మిగిలిన 5 అసెంబ్లీ, ఒక పార్లమెంట్ స్థానంలో బారీ విజయం నమోదు చేసుకున్నాదన్నారు. పార్టీకోసం ఖిష్టపడ్డ వారిని చాలా మందిని గుర్తించి నామినేటెడ్ పదవులు ఇవ్వడం జరిగిందన్నారు. కడప మహానాడు అయిన తరువాత మరికొందరికి నామినేటెడ్ పోస్టులు ఇచ్చేందుకు జాతీయం అధ్యక్షులు సుముఖంగా ఉన్నారని తెలిపారు. అందరికి పదవులు ఇవ్వడం సాధ్యం కాదని పార్టీకోసం కష్టపడుతుంటే ఏదో ఒకరోజు అధిష్టానం కార్యకర్త శ్రమను గుర్తించి అవకాసము ఇస్తుందన్నారు. ఇటీవల నియోజకవర్గాల్లో జరిగిన మహానాడు నందర్భంగా చేసిన తీర్మాణాలను ఎమ్మిగనూరు ఎమ్మెల్యే బీవి జయనాగేశ్వరరెడ్డి చదివి వినిపించారు. ఈ తీర్మాణాలను మహానాడులో ప్రవేశపెట్టి చర్చించి రాష్ట్రస్థాయిలో తీర్మానం చేయించి పనులు త్వరితగతిన పూర్తి చేసేందుకు ప్రతి ప్రజాప్రతినిధి నాయకులు కృషిచేయాలన్నారు. ముఖ్యంగా గుండ్రేవుల, వేదవతి, ఆర్డీఎస్ ప్రాజెక్టులు పూర్తి చేయడం, హంద్రీనివా ప్రాజెక్టు నుండి చెరువులు నింపడంతోపాటు పిల్లకాల్వల ద్వారా సాగుకు నీరు అంది ంచేందుకు కృషిచేయాలని, కోడుమూరుకు తాగునీటి ఇబ్బందుల నుండి గట్టెక్కించేందుకు గాజులదిన్న ప్రాజెక్టు నుండి నీటిని తీసుకురావడం లాంటి తీర్మాణాలు మహానాడులో ప్రవేశ పెట్టడం జరుగుతుందన్నారు. రాబోయో స్థానిక సంస్థలపై ప్రతి ఒక్కరు దృష్టిసారించాలన్నారు. అందరూ ఐక్యంగా కృషిచేసి 2024 ఎన్నికలలో మాదిరిగానే ఘనవిజయం సాధించేందుకు ప్రతి ఒక్కరు కృషిచేయాలన్నారు కర్నూలు జిల్లా సమగ్రాభివృద్ధికి కృషిచేయాలని పారిశ్రామ హబ్ గా మార్చి వలసల నివారణకు కృషిచేయాలన్నారు. యువగళం పాదయాత్ర సందర్భంగా యువనేత నారాలోకేష్ ఇచ్చిన హామీల అమలుకు కృషిచేయాల్సిన అవసరం ఉందన్నారు. కడపలో ఈనెల 27,28 29 తేదీల్లో జరుగు మహానాడుకు కర్నూలు జిల్లా నుండి బారీ ఎత్తురు బహిరంగ సభలకు తరలివచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని లక్ష మంది ని జిల్లా నుండి మహానాడు బహిరంగ సభ కు తరలించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీ బస్తిపాడు నాగరాజు, ఎమ్మెల్యేలు బీవీ జయనాగేశ్వరరెడ్డి, కేఈ శ్యాం బాబు, జొగ్గుల దస్తగిరి, ఆదోని ఇన్చార్జి మీనాక్షిరాయబడు మంత్రాలయం ఇన్చార్జి రాజశేఖరెడ్డి, అలూరు ఇన్చార్జి వీరభద్రగౌడ్, కేడీసీసి బ్యాంక్ చైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డి, మాజీ మంత్రి కే ఈ ప్రభాకర్, నాగేశ్వరరావుయాదవ్, తుగ్గలి నాగేంద్ర, కుడా చైర్మెన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు, సీనియర్ నాయకులు గౌరువెంకటరెడ్డి, వాల్మీకి కార్పొరేషన్ చైర్మెన్ కప్పట్రాళ్ళ బొజ్జను మున్సిపల్ కార్పొరేషన్ లో మున్సిపల్ కార్పొరేషన్లలో కార్పొరేషన్లలో మేయర్లను దించడం జరుగుతుందని డిసి ఎంఎస్ చైర్మన్ మరియు జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు వై నాగేశ్వరరావు యాదవ్ కురదకార్పొరేషన్ చైర్మెన్ దేవేంద్రప్ప, నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ విజయ్ కుమార్ టీడీపీ న కద్యరాజశేఖర్, టీడీపీ మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు ముంతాజ్, కే వి సుబ్బారెడ్డి, కార్పొరేటర్ పద్యలలారెడ్డి, వివిధ కార్పొరేషన్ డైరెక్టర్లు, కర్నూలు కార్పొరేటర్లు పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు.


## రవ్వలకొండపై ఉన్న నరసింహాస్వామి దేవస్థానాన్ని దర్శించుకున్న కర్నాటక భక్తులు



**బనగానపల్లె, మే 22, ప్రభాతవార్తః**

పట్టణ శివారులో ఉన్న శ్రీశ్రీశ్రీ చెంచులక్ష్మిపావన నరసింహాస్వామి దేవస్థానంను కర్నాటక దావనగిరి నుండి భక్తులు హనుమాన్ జయంతి సందర భంగా గురువారం దర్శించుకున్నారు. హనుమాన్ జయంతి సందర భంగా సుదీర ప్రాంతాల నుండి భక్తులు వచ్చి స్వామివారిని దర్శించుకున్నట్లు దేవాలయ వ్యవస్థాపక అధ్యక్షులు ట్రస్ట్ వ్యవస్థాపకులు, ధర్మకర్త, నిర్మాణ కర్త, విశ్వహిందూ పరిషత్ కార్యకర్తలు, ప్రధాన అర్చకులు బాలిశెట్టి బావన నరసింహామూర్తి విలేఖరులకు తెలిపారు. ఈసందర భంగా ఈసందర భంగా అర్చకులు మాట్లాడుతూ దేవస్థానం నందు దేవస్థానం నందు హానుమాన్ జయంతి సందర్భంగా ఉదయం నుండి ప్రత్యేక పూజలు జరిగాయని ఆయన తెలిపారు నియోజకవర్గం నుండే కాకుండా సుదూర ప్రాంతాల నుండి దావనగిరి, కర్నాటక, చుట్టుపక్కల గ్రామాల వారు ప్రొద్దు టూరు, కడప నుండి వచ్చిన భక్తులు శ్రీనివాసులు, వెంకటసు బ్బయ్య, రమణ, వెంకటేశ్వర్లు, స్వాతి, చరిత తదితర భక్తులు దర్శనంచేసుకొని స్వామివారి కృపకు పాత్రులయ్యారని తెలిపారు.

## గోసంరక్షణ,అన్నదాన ప్రసాద వితరణ,ప్రాణదాన ట్రస్ట్కు విరాళం



**శ్రీశైలంప్రాజెక్టు,మే22,ప్రభాతవార్త**

శ్రీశైలదేవస్థానం ఆద్వార్యంలో నిర్వహిస్తున్న గోసంరక్షణ పథకానికి విరాళంగా హైదరబాద్ వాస్తవ్యులు ఎం.శివాజీ కుటుంబ సభ్యులతో కలసి గో సంరక్షణ నిధికి గురువారంనాడు రూ.2,00,000/-లను,మరియు అన్నదాన ప్రసాద వితరణకు రూ.2,00,000,/-ల విరాళమును,మరియు ప్రాణదాన ట్రస్ట్కు రూ.1,00,000/-ల విరాళంగా పర్యవేక్షకురాలు టి.హిమబిందుకు విరాళమును అందజేసారు.కాగా విరాళం అందజేసిన దాతను దేవస్థానం తరుపున శేషవస్త్రాలతో సత్కరించి విరాళపు రశీదు,దృవపత్రం,లడ్డూ ప్రసాదాలను అందజేసారు.

## డిఎస్పి చేతులమీదుగా కానిస్టేబుల్కు రివార్డు

**మంత్రాలయం,మే 22,ప్రభాతవార్త:**



ప్రసిద్ధ పుణ యక్షేత్రమైన మంత్రాల యంలో ట్రాఫిక్ కానిస్టేబుల్గా విధులు నిర్వహి స్తున్న ఖాజా మెహబూబ్కు డిఎస్పి ఉపేంద్రబాబు చేతులమీదుగా గురువారం ప్రత్యేక రివార్డును అందజే శారు. మంత్రాలయంలో ట్రాఫిక్ కానిస్టేబుల్గా విధులు నిర్వహిం చడం కత్తిమీద సాములాంటిది.కావున ఈ పుణ్యక్షేత్రంలో ప్రతినిత్యం ట్రాఫిక్ కానిస్టేబుల్గా విధులు నిర్వహంచడం చాలా గర్వకారణం కావున కానిస్టేబుల్కు తమ విధులపట్ల ఉన్న అంకితభావాన్ని గుర్తించి ఈ ప్రత్యేక రివార్డును అందజేసినట్లు డిఎస్పి తెలిపారు.

# మీ వైన్ షాఫ్లో మా ఎంఎల్ఏకు.. 30శాతం కమీషన్ ఇవ్వాల్సిందే..!?

: కొత్తపల్లి మండలంలో బెల్టుషాఫ్లకు తరలిస్తున్న మద్యం
: ప్రభుత్వ నిబందనల మేరకే నా షాఫ్ టెండరులో వచ్చింది
: ఎంఎల్ఏ అనుచరుల నుంచి నా వ్యాపారానికి గండి కొడితే సహించను
: పోలీసులు, ఎక్సైంజ్ అధికారులు చూసి చూడన్నట్లు వ్యవహరిస్తున్న తీరుపై అగ్రహాం
: వైన్షాఫ్ యాజమాని సాంబశివగౌడ్ మీడియా ముందు ఆవేదన





**ఆత్మకూరు కొత్తపల్లి,మే21,ప్రభాతవార్త:** రాష్ట్ర వ్యాప్తంగా ఎన్డిఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మద్యం దుఖాణాలను ఏర్పాటు చేసేందుకు ఎక్సైంజ్శాఖ ఆధ్వర్యంలో టెండరు పద్దతిని అమలు చేసి ప్రభుత్వానికి రూ.2లక్షలు డిడి రూపంలో చలాన కట్టిన వైన్షాప్ యాజమానులకు టెండరులో దక్కించుకోని వ్యాపారాలు కొనసాగించాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. ఈ నేపథ్యంలోనే నందికొట్కూరు నియోజకవర్గం కొత్తపల్లి మండల కేంద్రంలో ఆత్మకూరు పట్టణానికి చెందిన సాంబశివగౌడ్ వైన్షాప్ను దక్కించుకున్నారు. అయితే ప్రభుత్వ నిబందనల మేరకు తమ షాప్ను నడుపుకుంటున్న నేపథ్యంలో కొత్తపల్లి మండలంలో టిడిపి పార్టీకి చెందిన ఇద్దరు నాయకులు మా ఎంఎల్ఏకు 30శాతం కమీషన్ ఇవ్వకపోతే మీ షాఫ్ నుంచి ఒక బాటిల్ కూడా అముడపోయో పరిస్థితి లేదని చెప్పడంతో బుదవారం పట్టణంలోని ప్రభుత్వ అతిధి గృహంలో విలేకరుల సమావేశంలో వైన్షాప్ యాజమాని సాంబశివగౌడ్ తమ ఆవేదన మీడియా ముందు వ్యక్తం చేశారు. ప్రభుత్వ నిబందనలకు విరుద్దంగా సబ్సిడి క్రింద వచ్చిన షాప్ నుంచి అక్రమంగా బెల్టుషాప్లకు మద్యాని తరలిస్తూ గ్రామీణ ప్రాంతాలలో విచ్చలవిడిగా మద్యం మాపియా జరుగుతుందని విమర్శించారు. మా షాప్ నుంచి 30శాతం కమీషన్ ఇస్తే మేము బెల్టుషాప్లకు మీ మద్యం సరఫరా చేసేందుకు ముందుంటామని చెప్పడంతో నా షాఫ్లో బెల్టుషాప్లకు నేను మద్యం ఇచ్చేందుకు సిద్దంగా లేను ప్రభుత్వ నిబందనల మేరకు ప్రభుతా ్వనికి రాయాల్టి కడుతూ నా సొంత షాప్తో నేను వ్యాపారం చేసుకుంటుంటే నా వ్యాపారానికి దెబ్బతిసే విదంగా ప్రయత్నిస్తున్న ఇద్దరు టిడిపి నాయకుల పై ఇది వరకే పోలీసులకు, ఎక్సైంజ్ అధికారులకు తెలియజేసిన మౌనం పాటించారని మీడియా ముందు వాపోయారు.

గతంలో బెల్టుషాప్లకు జూపాడుబంగ్లా, నందికొట్కూరు, పగిడ్యాల మండలాల నుంచి బెల్టుషాప్లకు మద్యం సరపరా చేసిన సందర్భాలు ఉన్నాయని వివరించారు. నా షాప్లో ఎవరికి ఒక రూపాయి కూడా కమీషన్ ఇచ్చే ప్రసక్తే లేదంటూ టిడిపి కీలకమైన నాయకులకు ఘాట్గా సమాదానం ఇవ్వడం జరిగిందని మీడియా ముందు తమ ఆవేదన వెల్లడించారు. ఏదిఏమైన్నప్పటికి 30శాతం పర్సెంటేజ్ ఇవ్వాల్సిన అవసరం లేదు. నేనేమి ఎంఎల్ఏ అనుచరుని కాదు నాకేమి ఎంఎల్ఏ రేఫర్ చేయలేదు అంటూ తెలియజేశారు. నా వ్యాపారానికి అడ్డు వస్తే నేను ఎంత దూరమైన పోరాటానికి సిద్దంగా ఉంటానని ఘాట్గా హెచ్చరించారు. నేను కూడా ఓ పార్టీకి నాయకుడిగా సేవలు అందిస్తున్న విషయం అందరికి తెలిసిందేనని వివరించారు.

# నంద్యాలలో అట్టహాసంగా మినీ మహానాడు

**-పార్టీ నాయకులు కార్యకర్తల త్యాగాల వల్లే టిడిపి అధికారంలోనికి వచ్చింది-మంత్రి బిసి**

**-పార్టీకోసం కష్టపడిన వారికి పదవులు ఇవ్వాలన్న ఆళ్లగడ్డ ఎంఎల్ఏ భూమాఅఖిలప్రియ**

**నంద్యాల, మే 22, ప్రభాతవార్త ప్రతినిధి**

నంద్యాల మార్కెట్యార్డులో గురువారం నిర్వహించిన తెలుగుదేశం పార్లమెంటరీ పార్టీ మినీ మహానాడుకు రాష్ట్రమంత్రులు బిసి.జనార్ధన్రెడ్డి, ఎన్ఎండి.ఫరూక్, ఎంపి బైరెడ్డిశబరి, ఎంఎల్ఏలు గౌరుచరితారెడ్డి, బుడ్డారాజశేఖర్ రెడ్డి, భూమాఅఖిలప్రియ, పార్టీ జిల్లా అధ్యక్షులు మల్లెలరాజశేఖర్, సీనియర్ నాయకులు, తదితరులు పాల్గొని ప్రసంగించారు. మినీ మహానాడును పురస్క రించుకుని తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు స్వర్గీయ ఎన్టి.రామారావు విగ్రహానికి పూలమాలలువేసి ఘనంగా నివాళులర్పించారు.

**గతంలో అరాచకపాలన-నేడు అభివృద్ధి సంక్షేమంతో**



**పాలన: మంత్రి బిసి.జనార్ధన్రెడ్డి:**

గత వైకాపా హయాలో అరాచకంతో పాలన సాగిస్తే తెలుగుదేశంపార్టీ అధికారంలోనికి వచ్చి అభివృద్ధి సంక్షేమంతో పాలన సాగించామని రాష్ట్రరోడ్లుభవనాలు, పెట్టుబడులు మౌలిక సదుపాయాలశాఖ మంత్రి బిసి జనార్ధనరెడ్డి అన్నారు. గత ఐదేళ్లలో పార్టీనాయకులు, త్యాగాల వల్లే టిడిపి అధికారంలోనికి వచ్చిందన్నారు. సీనియర్ నాయకులు, ప్రస్తుత రాష్ట్రముఖ్యమంత్రిని నంద్యాలలో అరెస్టు చేసి తీసుకువెళ్తుంటే అధైర్యపడవద్దని చంద్రబాబునాయుడు చెప్పిన విషయాన్ని గుర్తుచేశారు. కుప్పంలో యువగళం యాత్ర ప్రారంభంలో నారాలోకేష్ ఎదుర్కొన్న ఇబ్బదులు ఎంతో బాధకలిగించాయన్నారు. యువగళం, రోడ్షోలకు అన్నింటికి ఆటంకాలు కల్పించిన యువగళం పాదయాత్ర టిడిపి విజయంలో కీలకపాత్ర వహించిందన్నారు. రాజధానికి భూములిచ్చిన రైతులను ఇబ్బంది పెట్టడంతో పాటు రాష్ట్రానికి రాజధాని లేకుండ చేశారన్నారు. అమరావతి పాపమే 151 సీట్ల నుంచి 11సీట్లు వచ్చేలా చేసిందని విమర్శించారు. పంచాయతీరాజ్శాఖ, పోలవరంను నిర్వీర్యం చేయడంతో పాటు రాష్ట్రంలో రోడ్లువేయలేదన్నారు. ప్రస్తుతం పంచాయతీ పాలన అభివృద్ధి దిశగా వేగం పుంజుకుందన్నారు. రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా మద్యం కేసులో రాష్ట్రంలో ఐఎఎస్లు, ఐపిఎస్లు జైలుకు వెళ్లారన్నారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్నా సూపర్సిక్స్ హామీలను అమలుచేస్తున్నామన్నారు. పెన్షన్లు పంపిణీచేయగా, దీపం అమలవుతున్నదని, తల్లికి వందనం త్వరలో ఇస్తామని, ఆగస్టు 15నుంచి మహిళలకు ఉచిత ఆర్టిఇసి బస్సు ప్రయాణం అమలవుతుందన్నారు. కష్టపడి పనిచేసిన ప్రతి కార్యకర్తకు న్యాయం జరుగుతుందన్నారు. తనపై అపారనమ్మకంతో రోడు ్లభవనాలశాఖ మంత్రిని చేశారన్నారు. నంద్యాల జిల్లాకు చెందిన తనకు జిల్లా అభివృది ్ధకి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నారన్నారు. కడపలో నిర్వహించేమహానాడును విజయవంతం చేయాలని బిసి.జనార్ధనరెడ్డి పిలుపునిచ్చారు. పార్టీకోసం పనిచేసిన ప్రతి కార్యకర్తకు అండగా ఉంటాం:ఆళ్లగడ్డ ఎంఎల్ఏ భూమాఅఖిలప్రియ:పార్టీకోసం కష్టపడిన ప్రతికార్యకర్తకు అండగా ఉండటంతో పాటు పనిచేసిన పదవులు ఇవ్వాలని ఆళ్లగడ్డ ఎంఎల్ఏ భూమాఅఖిలప్రియ సూచించారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు పార్టీకోసం కష్టపడిన వారిపై ఎన్నో కేసులు నమోదయ్యాయని రాష్ట్రముఖ్యమంత్రి ఈ కేసులన్ని కొట్టివేసేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. ఆళ్లగడ్డలో నిర్వహించిన మినీమహానాడులో ఎన్నికలకు ముందు ప్రజలకు ఇచ్చిన హామీలకోసం తీర్మానాలు పెట్టామన్నారు. కడపలో జరిగే మహానాడును విజయవంతం చేయాలని అఖిలప్రియ కోరారు.